# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక


సంపుటి : 01 సంచిక : 225, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -10 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948


## ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు.. విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు



ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు బాంబు బెదిరింపు

గుర్తు తెలియని వ్యక్తుల నుంచి రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్

పాఠశాలల్లో డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసుల సోదాలు

## జైలు కాదది మానవ వధశాల.. సిరియాలోని సేద్నయా జైలులో దారుణాలు..



ఒక్క ఫస్ట్ ఫ్లోర్ లోనే 30 వేల మంది ఖైదీలు

ఖైదీలందరినీ విడుదల చేసిన తిరుగుబాటుదారులు

సేద్నయా ఓ నరక కూపమని చెబుతున్న బాధితులు

## మహా కుంభమేళాకు 13వేల రైళ్లను నడిపించనున్న రైల్వే.. కలర్ కోడింగ్ విధానం అమలు..!



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది జరుగనున్న మహా కుంభమేళా కోసం భారతీయ రైల్వే భారీగా రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. దాదాపు 45 రోజుల పాటు 34వేల రైళ్లను అందుబాటులోకి తీసురానున్నది. మహా కుంభం జనవరి 13న పుష్య పౌర్ణమి రోజున మొదలై.. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున ముగుస్తుంది.

## తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు: రేవంత్ రెడ్డిపై కవిత ఆగ్రహం



- తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్న కవిత
- బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్న కవిత
- తెలంగాణ తల్లికి నివాళు లర్పించే అర్హత సీఎంకు లేదని వ్యాఖ్య

## అంబటి సత్తెనపల్లిలో ఆయన్ని దించుతున్న జగన్ ?




- భారీ ఓటమిని చూసిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటులోకి కొత్త ఇంచార్జిని జగన్ నియమిస్తున్నారు
- అంబటికి 2014 నుంచి మూడు సార్లు ఇదే నియోజకవర్గంలో జగన్ టికెట్ ఇచ్చారు
- బలమైన రెడ్డి సామాజిక వర్గానికి ఈసారి టికెట్ ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు

2లో

# ఏపీలో పదవీ బాధితులకు భరోసా దక్కేనా ..!

- వైసీపీ నుంచి వచ్చిన వారికి కాదనలేని పరిస్థితి కూడా నెలకొంది
- చంద్రబాబు పదవుల విషయంలో ఎవరికి ఏది ఇవ్వాలనే విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు
- ఈ ఏడాది ఎన్నికల్లో టికెట్లు వదులుకుని పార్టీకి సహకరించిన వారు కూడా ఉన్నారు
- వర్మ, దేవినేని ఉమా సహా.. అనేక మంది పార్టీ సీనియర్లు పదవులు వదలుకున్నారు

2లో



అమరావతి : నామినేటెడ్ పదవులు ఆశించిన వారు వందల్లో ఉన్నారు. ఇక, తాజాగా భర్తీ అయ్యే రాజ్యసభ సీట్లకు పోటీ పడిన వారు కూడా ఉన్నారు. అయితే.. వాసి తక్కువగా ఉండడం.. రాసి ఎక్కువగా ఉండడంతో ఈ పదవుల విషయంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుకు ఇబ్బందులు తప్పడం లేదు.

## తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత.. పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు



- రేవంత్-అదానీ ఫొటో ఉన్న టీషర్టులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం
- అనుమతించకపోవడంతో అసెంబ్లీ గేటు వద్ద నిరసన
- దాంతో కేటీఆర్, హరీశ్‌రావులతో పాటు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి


- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. వాటిపైనే కొనసాగనున్న చర్చ..

2లో



హైదరాబాద్ : 9 నుండి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభకానున్నాయి. ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారు. ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు తెలుస్తుంది. ఈ సమావేశాల్లో రెండు కొత్త బిల్లులను సర్కార్ ప్రవేశపెట్టనుంది. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్) బిల్లును ప్రవేశపెట్టనుంది.

## జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు.. బీజేపీ సంచలన ఆరోపణలు



- కశ్మీర్‌ను ప్రత్యేక దేశంగా పరిగణించే ఫౌండేషన్‌తో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణలు
- భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయంగా అభివర్ణన
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

# కేసీఆర్ సభకు నమస్కారమేనా ?


### కేసీఆర్ వస్తారా రారా అన్నది కూడా ఆసక్తికరమైన చర్చ

- అసెంబ్లీకి కేసీఆర్ రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా కోరుకుంటున్నారు
- శీతాకాలం సమావేశాలుగా వీటిని నిర్వహిస్తున్నారు
- కేసీఆర్ సభ కంటే జనాల్లోకి వెళ్లడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు
- కేసీఆర్ ఏడాది కాంగ్రెస్ పాలన మీద విమర్శలు సంధించారు
- కేసీఆర్ ఈసారి కూడా సభకు నమస్కారం పెట్టేసే అవకాశాలే అధికంగా ఉన్నాయి



హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. శీతాకాలం సమావేశాలుగా వీటిని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలలో కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు అనేక అంశాలు చర్చించాలని నిర్ణయించారు. అయితే ఈసారి సమావేశాలకు కేసీఆర్ వస్తారా రారా అన్నది కూడా ఆసక్తికరమైన చర్చగా ఉంది. అసెంబ్లీకి కేసీఆర్ రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా కోరుకుంటున్నారు.

## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది: జగన్



2లో

- రాష్ట్రంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన వైసీపీ అధినేత జగన్
- పేరెంట్-టీచర్ సమావేశాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని వెల్లడి
- కూటమి ప్రభుత్వం పేరుమార్చి ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం
- సిగ్గనిపించడం లేదా? అంటూ ఫైర్

ఏపీలో కూటమి ప్రభుత్వం నిన్న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహించడంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

## ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు.. విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు

న్యూఢిల్లీ : ఢిల్లీలోని 40కి పైగా పాఠశాలలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు వచ్చింది. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చినట్లు సమాచారం. దాంతో ఆ పాఠశాలల సిబ్బంది విద్యార్థులను ఇంటికి పంపించి పోలీసులకు సమాచారం అందించారు. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి 11.38 గంటల సమయంలో స్కూళ్లకు ఈ ఈమెయిల్ వచ్చింది. బాంబు చాలా చిన్నవని, వాటిని రహస్య ప్రదేశాల్లో పెట్టినట్టు ఆగంతకులు పేర్కొన్నారు. బాంబులు పేలకుండా నిర్వీర్యం చేయాలంటే 30వేల డాలర్లు డిమాండ్ చేసినట్లు ఆ ఈమెయిల్‌లో ఉందట. ఢిల్లీ అగ్నిమాపక శాఖకు ఉదయం 6:15 గంటలకు జీడీ గోయెంకా స్కూల్ నుంచి మొదటి కాల్ వెళ్లింది. ఆ తర్వాత 7:06 గంటలకు డీపీఎస్ స్కూల్ నుంచి మరొక కాల్ వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. దాంతో అగ్నిమాపక అధికారులు, డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసులు పాఠశాలలకు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఇప్పటి వరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇదిలాఉంటే.. అక్టోబర్‌లో రోహిణి ప్రశాంత్ విహార్‌లోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పాఠశాల వెలుపల పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి పాఠశాల గోడతో పాటు సమీపంలోని దుకాణాలు, వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాతి రోజు కూడా ఉదయం 11 గంటలకు అన్ని సీఆర్‌పీఎఫ్ పాఠశాలల్లో బాంబు పేలుడు జరుగుతుందని ఆయా పాఠశాలలకు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. దాంతో వెంటనే విచారణ ప్రారంభించిన పోలీసులు ఆ బెదిరింపు బూటకమని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జైలు కాదది మానవ వధశాల.. సిరియాలోని సేద్నయా జైలులో దారుణాలు..

న్యూఢిల్లీ : సిరియా పాలకులు ఏళ్ల తరబడి సాగించిన దమనకాండ, తమ పాలనను వ్యతిరేకించిన వారిని జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేసిన ఉదంతాలు వందలు, వేలాదిగా బయటపడుతున్నాయి. తిరుగుబాటుదారులు సిరియాను తమ నియంత్రణలోకి తీసుకున్న తర్వాత మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ తో పాటు ఆయన తండ్రి పాలనలో జరిగిన ఆకృత్యాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా సిరియాలోని వివిధ జైళ్లలో మగ్గుతున్న ఖైదీలను తిరుగుబాటుదారులు విడుదల చేశారు. సేద్నయా జైలులో కేవలం ఒక్క ఫ్లోర్ లోనే ఏకంగా 30 వేల మంది ఖైదీలను ఉంచారన్న కఠోర వాస్తవం వారు బయటకు వచ్చాకే తెలిసింది. సేద్నయా జైలు కాదని మానవ వధశాల అని బాధితులు చెబుతున్నారు. ఈ జైలులో జరిగిన దారుణాల గురించి తెలిస్తే ఒళ్లు గగుర్పాటుకు లోనవుతుందని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ గతంలోనూ పలు సందర్భాలలో వెల్లడించింది.

సేద్నయా జైలు..:-

ప్రభుత్వంపైనా, అధ్యక్షుడికి వ్యతిరేకంగానూ ఆందోళనలు చేసే వారిని ఈ జైలులో పెట్టేవారు. ఇందులో మూడు బ్లాకులు ఉన్నాయి. రెడ్ బిల్డింగ్, వైట్ బిల్డింగ్ ఇందులో కీలకమైనవి. ఆందోళనకారులను రెడ్ బిల్డింగ్ లో ఉంచేవారు. వైట్ బిల్డింగ్ లో ఇతర ఖైదీలను ఉంచడంతో పాటు ఖైదీలకు ఉరి శిక్ష అమలు చేసే చోటు ఇందులోనే ఉంది. సిరియా వ్యాప్తంగా గత పదేళ్లలో లక్ష మంది ఖైదీలను ఉరితీయగా కేవలం ఒక్క సేద్నయా జైలులోనే 30 వేల మందిని ఉరితీసినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. ఇంకా దారుణమైన విషయం ఏంటంటే.. ఉరి తీశాక ఖైదీ మృతదేహాన్ని పాతిపెట్టడమో, ఖననం చేయడమో చేయకుండా ఓ ప్రత్యేకమైన యంత్రంలో పెట్టి అణచేవారట. ఈ యంత్రం మృతదేహాన్ని పూర్తిగా అణిగిపోయి పేపర్ లా మార్చేదని తిరుగుబాటుదారులు చెబుతున్నారు. తాజాగా సేద్నయా జైలు తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లిన తిరుగుబాటుదారులు అందులో జరిగిన ఆకృత్యాలకు సంబంధించిన సాక్ష్యాలను వీడియో తీసి ప్రపంచానికి వెల్లడించారు. ఖైదీలను చిత్రహింసలు చేయడానికి రెడ్ బిల్డింగ్ అండర్ గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని వివరించారు. ఖైదీలకు మరణశిక్ష అమలుచేసే విధానం కూడా దారుణంగా ఉండేదని ఖైదీలు వెల్లడించారు. ఉరి తీసే రోజు మధ్యాహ్నం పూట ఖైదీలను వేరే జైలుకు మారుస్తున్నామని చెప్పి తీసుకెళ్లేవారట. కళ్లకు గంతలు కట్టి వారిని అదే బిల్డింగ్ లోని అండర్ గ్రౌండ్ కు తీసుకెళ్లవారని, అక్కడ గంటల తరబడి చిత్రహింసలకు గురిచేసి ఆపై వైట్ బిల్డింగ్ లోకి తీసుకెళ్లి ఉరి తీసేవారని చెప్పారు. జంతువులను వధించేందుకు వధశాలలు ఉన్నట్లే సిరియాలోని సేద్నయా జైలు మానవ వధశాల అని తిరుగుబాటుదారులు చెబుతున్నారు.


## మహా కుంభమేళాకు 13వేల రైళ్లను నడిపించనున్నరైల్వే.. కలర్ కోడింగ్ విధానం అమలు..!

మొదటి పేజి తరువాయి

కుంభమేళా సందర్భంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో ఆయన మాట్లాడారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా కోసం నాలుగు రింగ్ రైల్ సర్కిల్స్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. వీటిలో వారణాసి-ప్రయాగ్‌రాజ్, ప్రయాగ్‌రాజ్-అయోధ్య, అయోధ్య-కాశీ, ప్రయాగ్‌రాజ్ సర్కిల్‌ను ఏర్పాటు చేశామన్నారు. దేశంలోని 50 నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌కు నేరుగా కనెక్టివిటీ ఉంటుందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చెన్నై, ముంబయి సహా 50 నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు రిజర్వ్ చేయబడిన రైళ్లు నడుస్తాయన్నారు. కుంభమేళాకు ఈ సారి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా స్టేషన్‌లో కలర్ కోడింగ్ ఏర్పాటు చేశారు. ఇదే విధానాన్ని కుంభమేళాలో ఏర్పాటు చేయనున్నారు. కలర్ కోడ్ ద్వారా ప్రయాణికులు నిర్దేశించిన ప్లాట్‌ఫారమ్ చేరుకుంటారు. ప్రయాణికుల షెల్టర్లు నాలుగు వేర్వేరు రంగుల్లో ఉంటాయి. ఓ ప్రయాణికుడు లక్నోకు వెళ్లాల్సి వస్తే.. అతను నీలం రంగు షెల్టర్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. ప్రయాణీకుల టికెట్ సైతం నీలిరంగులోనే ఉంటుంది. షెల్టర్ నుంచి ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లే మార్గంలో బ్లూ కలర్ ఇండికేటర్స్‌ని అమరుస్తారు. సంగం సిటీలో మొత్తం 23 ప్యాసింజర్ షెల్టర్స్‌ను నిర్మించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అన్ని స్టేషన్లలోని షెల్టర్, వెయిటింగ్ రూమ్‌ల వద్ద, రైల్వే ఉద్యోగులు మొబైల్ టికెటింగ్ మెషీన్ల ద్వారా ప్రయాణీకులకు టికెట్లు అందిస్తారన్నారు. మొబైల్ యాప్ ద్వారా సాధారణ టికెట్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. 554 అన్‌రిజర్వ్‌డ్ టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక 18వేల మంది ఆర్పీఎఫ్, జీఆర్పీ జవాన్లను మోహరించనున్నారు. అదే సమయంలో దేశం నలుమూలల నుంచి వివిధ జోన్లకు చెందిన 13వేల మంది రైల్వే అధికారులు, ఉద్యోగులను ప్రయాగ్‌రాజ్‌కు రప్పిస్తున్నారు. హిందీ, ఇంగ్లిష్‌తో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు పంజాబీ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ తదితర భాషల్లో మాట్లాడగలిగే ఉద్యోగులను మోహరించనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే యంత్రాంగం తెలుగు, తమిళం, కన్నడ, ఒరియా, మలయాళం, మరాఠీలతో సహా 12 ప్రాంతీయ భాషల పాకెట్ బుక్‌లెట్‌ను సిద్ధం చేసింది. గౌహతి, రంగపర నార్త్, ముంబయి సీఎస్‌టీ, నాగ్‌పూర్, పూణే, సికింద్రాబాద్, గుంటూరు, నాందేడ్, విశాఖపట్నం, భువనేశ్వర్, పూరి, సంబల్‌పూర్, కన్యాకుమారి, తిరువనంతపురం నార్త్, చెన్నై సెంట్రల్, హౌరా, వాపి, అహ్మదాబాద్, రాజ్‌కోట్, వడోదర, వల్సాద్, భావ్‌నగర్, జయనగర్, దర్భంగా, ముజఫర్‌పూర్, ధన్‌బాద్, పాట్నా, గయా, రక్సాల్, సహర్సా, బెలగావి, మైసూర్, ఉదయపూర్ సిటీ, బార్మర్, టాటానగర్, రాంచీ తదితర నగరాల నుంచి రైళ్లు ప్రయాగ్‌రాజ్ వరకు నడువనున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ నెల 13న రూ.7వేలకోట్ల విలువైన పనులకు ప్రయాగ్‌రాజ్‌లో ప్రధాని ప్రారంభించనున్నారు. పీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. వాటిపైనే కొనసాగనున్న చర్చ..


మొదటి పేజి తరువాయి



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురి సంతానం ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించబోయో బిల్లును కూడా సర్కార్ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల జీతాలు, పింఛన్ల చెల్లింపు, అనర్హతల తొలగింపు( ఆర్డినెన్స్) 2024 తో పాటు పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్స్ 2024,%+ఎవీజ% సవరణ ఆర్డినెన్స్ 2024 లను సభలో టేబుల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంచనున్నారు 2022- 2023 సంవత్సరానికి గాను తెలంగాణ విద్యుత్, ఆర్థిక సంస్థ వార్షిక నివేదిక 2013ను సభలో టేబుల్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉంచనున్నారు. అనంతరం సభను వాయిదా వేస్తారు. మధ్యాహ్నం బీఏసీ సమావేశం,సెషన్‌ను ఎన్ని రోజులు నిర్వహించాలనే బీఏసీలో క్లారిటి ఇస్తారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలు, సభలో చర్చ జరుగుతుంది. పలు ప్రజా ప్రయోజక బిల్లులు సభలో ఆమోదించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే సభలో అధికార ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చించ జరగుతుందని చేప్పడంతో ఎలాంటి సందేహం లేదు. డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను మంత్రులు , అధికారులు ఆదివారం పర్యవేక్షించారు. ఈరోజు సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరణ చేయనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది పాల్గొంటారని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఆవిష్కరణ సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మీడియా గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల వేదికకు సంబంధించిన ఏర్పాట్లను కూడా ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు, ప్రజాప్రతినిధులకు, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఇటీవల తెలంగాణ తల్లి విగ్రహం నమునా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణ తల్లి విగ్రహంలో ఆకుపచ్చని చీర ఎడమ చేతిలో మొక్క జొన్న.. వరి కంకీ..మొక్క జొన్న కంకి .. సజ్జ కంకీ.. బంగారు రంగు అంచు పోరాట స్ఫూర్తిని తెలిపేలా.. పిడికిళ్లు అందులో కనిపిస్తుంది.

# ఏపీలో పదవీ బాధితులకు భరోసా దక్కేనా ..!

మొదటి పేజి తరువాయి



ఆశించిన అందరికీ పదవులు ఇచ్చే పరిస్థితి లేదు. అయితే.. ఇదే క్రమంలో వైసీపీ నుంచి వచ్చిన వారికి కాదనలేని పరిస్థితి కూడా నెలకొంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు పదవుల విషయంలో ఎవరికి ఏది ఇవ్వాలనే విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు. ఇటీవల నామినేటెడ్ పదవుల జాబితాలు రెండువిడుదల చేసినా.. వాటిని కూడా చాలా రహస్యంగా రాత్రికి రాత్రి విడుదల చేసి.. నాయకులను కంట్రోల్ చేశారు. కానీ, కీలకమైన పదవులు ఇంకా ఉన్నాయి. వీటిని ఆశిస్తున్నవారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. పైగా ఈ ఏడాది ఎన్నికల్లో టికెట్లు వదులుకుని పార్టీకి సహకరించిన వారు కూడా ఉన్నారు. వర్మ, దేవినేని ఉమా సహా.. అనేక మంది పార్టీ సీనియర్లు పదవులు వదలుకున్నారు. దీంతో వీరంతా పదవుల కోసం వేచి ఉన్నారు. కానీ, ఇప్పటి వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో వీరికి అవకాశం రాలేదు. ఇక, ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్న మూడు రాజ్యసభ సీట్ల విషయంలోనూ ఇదే తంతు నడుస్తోంది. దీంతో పదవులు మారింది. నాయకులు తల్లడిల్లుతున్నారు. టికెట్లు త్యాగం చేసినా..తమకు భరోసా దక్కలేదన్న ఆవేదన వారిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వారు రెబల్‌గా మారే అవకాశం లేకపోయినా.. పార్టీకి దూరంగా ఉంటారన్న అంచనాలు మాత్రం వస్తున్నాయి. ఒకవైపు.. వచ్చే ఏడాది లేదా.. ఆ పై ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. మరోవైపు.. జమిలి వస్తే.. దానిని కూడా ఎదుర్కొనాల్సి ఉంటుంది. అప్పుడు ఈ నాయకుల అవసరం పార్టీకి ఉంటుంది. దీనిని గమనిస్తున్న చంద్రబాబు వారికి చెప్పలేక.. పదవులు సర్దుబాటు చేయలేక సతమతం అవుతున్నారన్నదిపరిశీలకులు చెబుతున్న మాట. దీంతో పదవులు కోల్పోయిన వారికి భరోసా దక్కడం కూడా కష్టంగా మారింది.

## తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత.. పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీఎం రేవంత్-అదానీ ఫొటో ముద్రించిన టీషర్టులతో అసెంబ్లీలోకి అనుమతించకపోవడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు వద్ద నిరసనకు దిగారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర సర్కార్ తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్ అయ్యారు. రేవంత్-అదానీ బొమ్మ ఉన్న టీషర్టులతోనే అసెంబ్లీలోకి వెళ్తామని తేల్చి చెప్పారు. దాంతో కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌కే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు అదానీ ఫొటో ఉన్న టీషర్టులు ధరించి వెళ్లారని అన్నారు. లగచర్ల ప్రజల తరఫున నిరసన తెలిపేందుకు సభకు వెళ్తున్నామన్న కేటీఆర్.. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. నడిరోడ్డుపై ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ కడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అదానీకి కాంగ్రెస్ నేతలు దాసోహం అంటున్నారని ఆరోపించారు. మరోవైపు హరీశ్‌రావు కూడా ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ ఫొటో ఉన్న టీషర్టులు వేసుకుని ఢిల్లీలో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేతలు పార్లమెంట్‌కు వెళ్లారు. వారు వెళ్తే పర్వాలేదు. రాష్ట్రంలో మేము నిరసన తెలుపుతూ టీషర్టులు ధరిస్తే వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడం లేదన్నారు. రాహుల్‌గాంధీకి ఒక నీతి.. రేవంత్ రెడ్డికి మరో నీతి ఉంటుందా అని హరీశ్‌రావు నిలదీశారు. సభలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆరోపించారు. కొత్త విగ్రహంలో బతుకమ్మను తొలగించడం అనేది తెలంగాణ మహిళలను కించపరచడమేనని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇది అవమానంగా ఆయన పేర్కొన్నారు.

## జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు.. బీజేపీ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది. ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్‌ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, ఇది గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : రేవంత్ రెడ్డిపై కవిత ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం బతుకమ్మను మాయం చేయడం ద్వారా తెలంగాణ ప్రత్యేకత లేకుండా చేశారన్నారు. తెలంగాణ తల్లికి నివాళులర్పించే అర్హత ముఖ్యమంత్రికి లేదన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు

ఈరోజు జరుగుతోంది తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కాదని... కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహావిష్కరణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ తల్లి మన అస్తిత్వం చాటేలా ఉండాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం అలా లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరాలిగా రూపొందించారని, అలా ఉండాలని ఎవరూ కోరుకోరన్నారు.శిల్పశాస్త్రం ప్రకారం ఉండాల్సిన లక్షణాలన్నీ కేసీఆర్ హయాంలో రూపొందించిన విగ్రహంలోనే ఉన్నాయన్నారు. బీదరికం ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలా? కోహినూర్ వజ్రం లభించిన ఈ నేలలో తెలంగాణ తల్లికి విగ్రహం ఉండకూడదా? అని ప్రశ్నించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ పాడిన ఈ నేల తల్లి మెడలో రత్నాలు ఉండవద్దా? అని ప్రశ్నించారు. కేసీఆర్ మీద అక్కసుతో విగ్రహాన్ని మార్చి, బతుకమ్మ లేకుండా తెలంగాణ మహిళా లోకాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐ

## అంబటి సత్తెనపల్లిలో ఆయన్ని దించుతున్న జగన్ ?



అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ వీర విధేయుడు పార్టీలో సీనియర్ అయిన మాజీ మంత్రి అంబటి రాంబాబుకు షాక్ ఇస్తున్నారా అంటే అవును అనే పరిణామాలు చెబు తున్నారు. ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేసి భారీ ఓటమిని చూసిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటులోకి కొత్త ఇంచార్జిని జగన్ నియమిస్తున్నారు అని ప్రచారం విస్తృతంగా సాగుతోంది. అంబటి రాంబాబుకు దీంతో సీటు పోయినట్లే అని అంటున్నారు. నిజానికి చూస్తే అంబటికి 2014 నుంచి మూడు సార్లు ఇదే నియోజకవర్గంలో జగన్ టికెట్ ఇచ్చారు. ఆయన రెండు సార్లు ఓడారు. 2019లో గెలిచి మంత్రిగా కూడా జగన్ కేబినెట్ లో పనిచేశారు. ఆయనను జగన్ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా కూడా వైసీపీ తరపున నియమించారు. ఆ బాధ్యతల బరువుకు సత్తెనపల్లి తోడు ఎందుకు అనుకున్నారో ఏమో తెలియదు కానీ సత్తెనపల్లిని ఒక కీలక నేత చేతుల్లో పెట్టబోతున్నారు అని అంటున్నారు. ఆ కీలక నేత ఎవరో కాదు మంగళగిరి నుంచి రెండు సార్లు గెలిచి 2024లో టికెట్ దక్కించుకోలేకపోయిన జగన్ సన్నిహితుడు అయిన ఆళ్ల రామకృష్ణారెడ్డి అని అంటున్నారు. ఈ నియోజకవర్గంలో కాపులు రెడ్లు రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. దాంతో బలమైన రెడ్డి సామాజిక వర్గానికి ఈసారి టికెట్ ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు. దాంతో ఆళ్ళను తెచ్చి ఇంచార్జి చేస్తారు అని అంటున్నారు. దీని మీద జగన్ అందరి ఆలోచనలు అభిప్రాయాలను తీసుకునే ఈ విధంగా చేస్తున్నారు అని అంటున్నారు. ఇక చూస్తే సత్తెనపల్లిలో టీడీపీ తరఫున మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గెలిచి ఉన్నారు. ఆయన కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో వైసీపీ కూడా అంబటిని మార్చినా కాపులకే ఇక్కడ ఇంచార్జిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో రెడ్లు కూడా ఇక్కడ నుంచి గతంలో పలు మార్లు గెలిచారు. అందువల్ల వారు ఈ సీటు తమకే కేటాయించాలని కోరుతున్నారు. ఇక సత్తెనపల్లి మీద మొదటి నుంచి మోజు ఉన్న ఆళ్ళను అక్కడ పెట్టడం ద్వరా బలమైన రెడ్ల మద్దతుతో వచ్చే ఎన్నికల్లో గెలుపు బాట పట్టవచ్చు అన్నది జగన్ ఆలోచంగా చెబుతున్నారు. మొత్తానికి చూస్తే అంబటి సీట్లో ఆళ్లకు చాన్స్ అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.

## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది: జగన్

మొదటి పేజి తరువాయి

ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరగడం సాధారణమైన విషయం అని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ సమావేశాల పేరు మార్చి ఆ మీటింగ్స్ ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా ప్రచారం చేసుకుంటోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని జగన్ తెలిపారు.వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంతో కష్టపడి తీర్చిదిద్దామని... కానీ ఆ స్కూళ్లను, విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాశారని, వారిని మోసం చేయడమే కాకుండా, రొటీన్‌గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై వారితో పబ్లిసిటీ చేయించుకుంటున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్రపంచంలో చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరని, ఇంతటి నటనా కౌశలం చంద్రబాబుకే సొంతం అని ఎద్దేవా చేశారు. "విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులతో సమావేశాలు కొత్త కాదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో అమలు చేసిన ప్రతి విప్లవాత్మక మార్పులో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకున్నాం. కానీ, ఈ సమావేశాలకు కొత్త పేర్లు పెట్టి తామేదో కొత్తగా చేస్తున్నామని చంద్రబాబు, ఇతర నేతలు భ్రమలు కల్పిస్తున్నారు. అంతేకాదు... పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతల నుంచి చందాలు, వస్తు సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. మేం అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని ఆపేశారు. నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దీని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యారంగాన్ని దిగజార్చారు. కావాలనే సమస్యలు సృష్టించి, ఉద్దేశపూర్వకంగా పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లేలా చేస్తున్నారు. తద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారు. ఇప్పుడే అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రుల ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా?" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఓ భారీ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ సభకు నమస్కారమేనా ?

మొదటి పేజి తరువాయి

అంతే కాదు ప్రతిపక్ష సీటు ఖాళీగా ఉండడం మంచిది కాదు అని ఆయన అంటున్నారు. కేసీఆర్ తన అనుభవంతో కూడిన సలహా సూచనలను ఇవ్వాలని ఆయన అంటున్నారు. అలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు కానీ బీఆర్ ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ వచ్చే అవకాశాలు అయితే ఈసారి కూడా ఉండకపోవచ్చు అని అంటున్నారు. కేసీఆర్ సభ కంటే జనాల్లోకి వెళ్ళడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన కొత్త ఏడాది జనవరి తరువాత జనంలోకి వెళ్తారు అని అంటున్నారు అందుకే ఆయన తన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు సభలో ఎలా వ్యవహారించాలి అన్న దాని మీద దిశా నిర్దేశం చేశారు. ఇక సోమవారం నుంచి మొదలవుతున్న తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలకు సంబంధించి బీఆర ఎస్ అజెండా ఎలా ఉండబోతోంది అన్నది కేసీఆర్ గజ్వేల్ జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఏడాది కాంగ్రెస్ పాలన మీద విమర్శలు సంధించారు అని అంటున్నారు. ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అన్ని విధాలుగానూ విఫలం అయింది అని ఆయన అంటున్నారు అందుకే ప్రతీ అంశాన్ని వదిలిపెట్టకుండా సభలో నిలదీయాలని తన పార్టీ ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారని తెలుస్తోంది. అంతే కాదు విద్యారంగంలో ప్రభుత్వ వైఫల్యాలను సభలో ప్రస్తావించాలని కోరారు. అలాగే, గురుకుల పాఠశాలల్ల నెలకొన్న పరిస్థితులను సైతం ఎండగట్టాలని అన్నారు. ఇక హాట్ హాట్ చర్చలో ఉన్న మూసీ సుందరీకరణ, హైడ్రా అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ కోరారని అంటున్నారు. దీంతో కేసీఆర్ ఈసారి కూడా సభకు నమస్కారం పెట్టేసే అవకాశాలే అధికంగా ఉన్నాయని అంటున్నారు. ఏపీలో ఇటీవలనే బడ్జెట్ సెషన్ ముగిసింది. దానికి విపక్ష నేత జగన్ హాజరు కాలేదు. తన పార్టీ వారిని కూడా పంపించలేదు. ఇక తెలంగాణాలో ఇపుడు అసెంబ్లీ అంటే అందరి ఫోకస్ కేసీఅర్ మీద పడుతోంది. కానీ ఆయన కూడా హాజరు అయ్యే చాన్సెస్ తక్కువ అంటున్నారు. మొత్తానికి విపక్ష నేతలు లేకుండానే రెండు చోట్లా అసెంబ్లీ సమావేశాలు జరుగడం ఒక అనావాయితీగా మారుతోందన్న మాట.

## చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

## ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను ప్రకటించిన బీజేపీ

### ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు

### పార్టీలో చేరిన ఆర్.కృష్ణయ్యకు సముచిత గౌరవం ఇచ్చిన బీజేపీ

### ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్య



వైసీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆ పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చింది. ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. గతంలో ఆయన వైసీపీ తరపున రాజ్యసభకు వెళ్లారు. ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. మరోవైపు హర్యానా నుంచి రేఖాశర్మను, ఒడిశా నుంచి సుజిత్ కుమార్ ను రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ నాయకత్వం ఎంపిక చేసింది. వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వాలకు ఆర్ కృష్ణయ్యతో పాటు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు కూడా రాజీనామా చేయడం తెలిసిందే. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరారు.

## జాతీయ అవార్డు అందుకున్న సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల....

**భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్.పి సుమనాక్షర్**




రామగుండం /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** పెద్దపల్లి జిల్లా రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు - 2024 ను అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో సోమవారం జరిగిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ 40 వ రాష్ట్రీయ రైటర్స్ కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షుడు ఎస్. పి సుమనాక్షర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ ల చేతుల మీదుగా ప్రమీల ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్ మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ గత 20 సంవత్సరాలుగా ఎందరో నిరుపేద లకు సహాయ సహకారాలు అందిస్తూ, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు అండగా నిలిచి పలు సూచనలు చేయడంతో పాటు తమ వంతు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారని అన్నారు. సామాజిక సేవకురాలుగా, ఒక ఉపాధ్యాయురాలుగా ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దుర్గం ప్రమీల మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకి ప్రమోట్ చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను కు , అవార్డు అందించిన జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్షర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ప్రదానంతో మరింత బాధ్యత పెరిగిందని తన శక్తి వంచన మేరకు పేదలకు సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రమీలకు మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## రాజవొమ్మంగి మండలంలో ఇంద్రకీలాద్రి అమ్మ వారి ఆలయ ప్రచార రథం

**ఘన స్వాగతం పలికిన స్థానిక భక్తులు**

**రథం వచ్చేందుకు కృషి చేసిన స్థానిక అర్చకులు కృష్ణ శర్మ కి అభినందనలు**



రాజవొమ్మంగి, డిసెంబర్ 9 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మ వారి ప్రచార రథం పలు గ్రామల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ సోమవారం ఉదయం రాజవొమ్మంగి రావటం జరిగింది ఈ సందర్భంగా అమ్మవారి రథానికి స్థానిక భక్తులు ఘన స్వాగతం పలికారు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారధి పోసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు ఈ ఇంద్రకీలాద్రి అమ్మ వారి ప్రచార రథం మన మండలం వచ్చేందుకు కృషి చేసిన స్థానిక శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం) అర్చకులు కృష్ణ శర్మ కి భక్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ అమ్మ వారి రథం పలు ఏజెన్సీ గ్రామల మీదుగా పాడేరు వెళుతుందని కృష్ణ శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు

## జిల్లా స్థాయి బయోసైన్స్ పోటీలకు ఎంపికైన మస్తిపురం విద్యార్థినీలు



అమరచింత వనపర్తి /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** జిల్లా స్థాయి బయో సైన్స్ పోటీలకు మండలంలోని మస్తిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎన్నికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం వెంకటన్న తెలిపారు. ఆదివారం అమరచింత పట్టణంలోని స్కూల్ కాంప్లెక్స్ లో నిర్వహించిన మండల స్థాయి బయో సైన్స్ పోటీలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఇందులో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో మస్తిపురం ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థినీలు చెందిన నవ్య మొదటి స్థానంలో కే హారిక ద్వితీయ స్థానంలో నిలిచారు , వీరు త్వరలో జరిగే జిల్లాస్థాయి బయోసైన్స్ టాలెంట్ పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను, ఎంఈఓ భాస్కర్ సింగ్ గైడ్ టీచర్ రామా గౌడ్ శ్రీనివాసులు మస్తీపూర్ పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ వెంకటన్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## చెరుకు సమస్యల పరిష్కారం కోసం కొత్తకోట నుండి జిల్లా కేంద్రానికి రైతుల పాదయాత్ర




అమరచింత వనపర్తి డిసెంబర్ 9 జనం రిపోర్టర్: చెరుకు మద్దతు ధర టన్నుకు రూ??లు 4250/- సాధనకై చెరుకు రైతులు ఆదివారం కొత్తకోట తహసిల్దార్ ఆఫీస్ నుండి పాదయాత్ర గా చలో కలెక్టరేట్ కు కృష్ణవేణి చెరకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఆధ్వర్యంలో రైతులు బయలుదేరారు. చెరుకు రైతుల పాలిట శాపంగా మారిన కేంద్ర ప్రభుత్వ లోపభూయిష్ట రికవరీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం టన్ను చెరుకుకు 6000/- గిట్టుబాటు ధర ఇవ్వాల్సి ఉండగా కనీసం జహీరాబాద్ నుండి కొనుగోలు చేసి తెస్తున్న 4250/- నైనా కృష్ణవేణి రైతులకు ఇవ్వాలన్నారు.తెలంగాణలో వరి రైతుకు ఇస్తున్నట్లుగా చెరుకు రైతులకు టన్ను చెరుకుకు 1000/- బోనస్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.పరిశ్రమకు చెరుకు పంపిన 14 రోజులలో యాజమాన్యం చెరుకు రైతుల ఖాతల్లో డబ్బులు జమచేయాలి. ఆలస్యమైతే 16% వడ్డీతో చెల్లించాలని డిమాండ్ చేశారు.చెరుకు పంట వేయించడం లేదని ఫీల్డ్ మైన్ లను రాజీనామా చేయమని వేధిస్తున్న పరిశ్రమ %+వీ% రూపేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి.కృష్ణవేణి పరిశ్రమ పరిధిలో స్థానికేతరులే ఉద్యోగాలతో లబ్ధి పొందుతున్నందున స్థానికులకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలన్నారు.చెరుకు రైతులకు సబ్సిడీ కింద అవసరమైనన్ని డ్రిప్పు పరికరాలు ప్రభుత్వం నుండి ఇప్పించాలి. అలాగే డ్రిప్పు కాలపరిమితిని 7 నుండి 5 సంవత్సరాలకు తగ్గించాలి. చెరుకు రవాణా సమయంలో ఆర్టీవో పోలీస్ ల నుండి ఎదురవుతున్న ఇబ్బందులను నివారించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరారు.

# సొంతింటి కలను నిజం చేసిన ఎమ్మెల్యే కి మేము ఎప్పటికీ రుణపడి ఉంటాం...

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు...



రామగుండం /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** రామగుండం నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక కిరాయిలు కట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది కుటుంబాల బాధలను, గత ఎన్నికలవేళ జరిగిన ప్రచారంలో భాగంగా ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలుసుకొని వారికి మాటిచ్చి ఈ రోజున ఇచ్చిన మాటకు కట్టుబడి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో గల గతంలో ఎంపిక కాబడిన లబ్ధిదారులకు, మూడు రోజుల క్రితం దాదాపుగా 630 మందికి స్థానిక ఎన్టిపిసి లోని జంగాలపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు సోమవారం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తమ సొంతింటి కలను నెరవేర్చిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఆనందోత్సవాల మధ్య టపాసులు కాల్చుకొని, ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్ ఎండి.ముస్తఫా నాయకులు గట్ల రమేష్, దూళికట్ట సతీష్, మోయిద్ సన్నీ లతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్వీట్లు తినిపిస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న మాకు, ఎన్నికలవేళ ఇచ్చిన మాటకు కట్టుబడిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంతో, మేమెంతో సంతోషపడుతూ వారికి



ఎప్పటికీ రుణపడి ఉంటామని,వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో రాజకీయంగా వారికి మద్దతుగా ఉంటూ, వారికి కృతజ్ఞత తెలియజేస్తున్నామని, ఒక మా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కాకుండా రామగుండం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, ఎలాంటి అవినీతి పాలనకు తావు లేకుండా రామగుండం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఇష్టమొచ్చినట్టు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. దాదాపుగా పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ ఒక్కరోజు కూడా లబ్ధిదారులకు ఇల్లులు కేటాయించాలనే సోయి లేకుండా, రామగుండం ని అవినీతి,అక్రమ దందాలకు, బొందల గడ్డకు కేరాఫ్ గా నిలిచేలా చేసినారు.టిఆర్ఎస్ నాయకుల సమయంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాలు పెట్టిస్తామని ఎంతోమంది నిరుద్యోగ యువకుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి,వాళ్లకు ఉద్యోగాలు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి, ముంజ హరీష్ గౌడ్ అనే యువకుడి చావుకు కారణమైన వారి కుటుంబానికి, పెద్దదిక్కు లేకుండా చేసిన ఈ నాయకులు, ఈరోజు రామగుండంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే జీర్ణించుకోలేక, రామగుండం నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఉంటే తట్టుకోలేక అభివృద్ధి పాలన చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. ఇకనైనా వారు గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై బిఆర్ఎస్ నాయకులు పిచ్చిపిచ్చి మాటలు మానుకోకుంటే మేమే వారికి తగిన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

## పంగ సారయ్య మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన బీఆఎస్ నాయకులు



హసన్ పర్తి మండలం డిసెంబర్ 9 జనం రిపోర్టర్: పెంబర్తి గ్రామంలో మృతి చెందిన పంగ సారయ్య పార్థివ మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించిన బీఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చాతల్ల వేణుగోపాల్, మాజీ సర్పంచ్ తగరం జన్నయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొయ్యడ గోపి, నాయకులు ఇల్లందుల నరేష్, కొయ్యడ నాగర్జున, కొయ్యడ నాగరాజ్ తదితరులు ఉన్నారు.

## న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశి ఎంపిక



ఎటపాక /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ డిసెంబర్ 16 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ( ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్) మోడెం వంశీ ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి మాట్లాడుతూ, గతంలో మోడెం వంశీ మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మరియు సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాలు సాధించడమే కాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా గెలుచుకోవడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.

## తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు...



రామగుండం /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత, నాయకులు దిటి బాలరాజు, గట్ల రమేష్, హాజరై సోనియా గాంధీ జన్మదిన కేకును వారి చేతుల మీద కట్ చేసి, జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణకు దేవత అని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది త్యాగాలు, ప్రాణ త్యాగాలు గమనించి, చలించిపోయి, తెలంగాణ రాష్ట్రం ఇస్తానని ప్రకటించి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న దేవత అని తెలిపారు. ఆమెకు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా పదవి త్యాగం చేసి ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ కు అవకాశం ఇచ్చి గొప్ప నేత్రి సోనియా గాంధీ అని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాల





హామి నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎండి ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, రాచకొండా కోటేష్, తాళ్లపెల్లి యుగేందర్, సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కౌటమ్ సతీష్, ఆడెపు రవి, సన్నీ, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, బొంతల లచ్చన్న, మీసాల సతీష్, రాజి రెడ్డి, భూషణ్, ఇండ్ల ఓదెలు, కుంట సది, పరుపాక శంకర్, మద్దెల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రాము, తిరుపతి రెడ్డి, బెంద్రెమ్ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సతీష్, అరిఫ్, రామ స్వామి, అశోక్ లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఏ సమస్య రాకుండా చూసేందుకు అందుబాటులో ఉంటామంటున్న

**వికారాబాద్ మండల వ్యవసాయాధికారిగా ప్రసన్న లక్ష్మి..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం రిపోర్టర్ ): రైతులకు వ్యవసాయంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని,రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వికారాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారి ప్రసన్న లక్ష్మి తెలిపారు.సోమవారం వికారాబాద్ మండల వ్యవసాయాధికారి గా ప్రసన్న లక్ష్మి మండల వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.వికారాబాద్ లో విధులు నిర్వహించే జ్యోతిని నవాబ్ పెట్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల నూతన వ్యవసాయాధికారి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ....మండల రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు చెరవేస్తామని,అందులో సందేహాలు ఉన్న నివృత్తి చేస్తామన్నారు.రైతులను మోసం చేసే దళారులను సహించేది లేదన్నారు.రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని,రైతులకు మేలు చేస్తామని చెప్పారు.

## మున్సిపల్ జిపిఆర్ఎస్ కార్యక్రమానికి రెండు అర్జీలు..




పొన్నూరు డిసెంబర్ 9. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కార్యాలయం లో సోమవారం జరిగిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో 2 ఫిర్యాదులు అందాయని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మీడియాకు తెలిపారు. గత ప్రభుత్వంలో టిట్కో గృహ సముదాయానికి నగదు చెల్లించామని తమకు నియామక పత్రాలు ఇవ్వలేదని కట్టిన నగదు తిరిగి ఇవ్వాలని రెండు అర్జీల్లో పేర్కొన్నట్లు కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి....

**సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం....**



రామగుండం /**డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 నుంచి ఏడాది పాటు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, శత జయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణులు,ప్రజలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పేదవారి పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వంద సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ కూడా అని, పేద ప్రజల అభ్యున్నతికి అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలను సైతం చేశారని అన్నారు.దున్నే వాడికే భూమి కావాలని నినదించి, లక్ష ఎకరాల భూములను పేద ప్రజల కు పంపిణీ చేసిన ఘనత భారతదేశంలో ఒక సిపిఐకే దక్కిందని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి, నిజాం నవాబులను,రజాకార్లను తరిమి కొట్టిన ఘనత సిపిఐ కే దక్కిందని అన్నారు.నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు ఎర్రజెండా అండగా నిలిచిందని తెలిపారు.అలాగే ఈనెల 12న. పెద్దపల్లి జిల్లాలోని సిపిఐ శాఖా కార్యదర్శులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం లో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.గోదావరి ఖని లో ఈనెల 15న జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2025 పార్టీ సభ్యత్వం డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని కోరారు. సిపిఐ నాయకులు నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్,నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ మడి కొండ ఓదేమ్మ, టి.రమేష్ కుమార్,అసాల రమ,శనిగరపు చంద్ర శేఖర్,మార్కాపురి సూర్య,రేనికుంట్ల ప్రీతం, పడాల కనక రాజు, సిరిసిల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కు

# ఐదు ఫిర్యాదులు నమోదు



రేపల్లె డిసెంబర్ 9 జనం రిపోర్టర్ : స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి రామ లక్ష్మీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు ఆర్డీవో తెలియజేస్తూ 1రేపల్లె మున్సిపాలిటీ 23 వ వార్డు కాపురస్తులైన తోట శివకుమారి మరియు దేవి శెట్టి శివ నాగిని అనువారు వారికి ఇసుకపల్లి గ్రామపంచాయతీ నందు ఇంటిని వేసిన స్థలము మంజూరైనదని సదరస్థలమునకు రిజిస్ట్రేషన్ పట్టాలు అంది ఉండలేదని కావున సద రిజిస్ట్రేషన్ పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన అర్జీలు - 2 అర్జీలు 3 రేపల్లె మున్సిపాలిటీ 16వ వార్డు గ్రామ కాపరస్తులు అయిన బద్దల శ్యామల అనువారు ఇసుకపల్లి గ్రామం నందు గల వారి ఇంటినివేసిన స్థలము ఆక్రమణకు గురికాబడినదని కావున సదర స్థలమును సర్వే చేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4 వేమూరు మండలం వేమూరు గ్రామకాపరస్తులైన సబ్బా విశ్వనాథన్ వారు వారికి నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామం నందు సర్వే నెంబరు 96/3 నందు భూమి కలదని కావున సదరు భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5 వేమూరు మండలం చావలి గ్రామకాపరస్తులైన రిటైర్డ కల్నల్ వి రాఘవయ్య అనువారు చావలి గ్రామం వేమూరు మండలం సర్వేనెంబర్ 389/4 397/4 నందు గల ఎకరం ఐదు సెంట్ల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ దాఖలయని ఆమె తెలియజేశారు మొత్త ఐదు అర్జీలు వచ్చినవిఅన్నారు ఈ అర్జీలను సంబంధిత శాఖలకు పంపి త్వరగా తన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో డివిజన స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 12న వైసీపీ కార్యకర్తల నియోజకవర్గసమావేశం

కార్యక్రమానికి రానున్న కనుమూరి, చెవిరెడ్డి, బూచేపల్లి
వైసీపీ కుటుంబ సభ్యులందరు పాల్గొని జయప్రదం చెయ్యండి
కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల




(కనిగిరి డిసెంబర్ 9 జనం రిపోర్టర్ ): ఈనెల 12 వ తేదీ గురువారం స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో రాష్ట్రపార్టీయొక్క ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గం వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నాయరాయణ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశంజిల్లా రీజనల్ కో ఆర్డీనేటర్ మాజీ మంత్రి కుసుమూరి వెంకట నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు దర్శి శ్యాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సిఎస్ పురం, పిసిపల్లి, పామూరు మండలంలోని ఎంపీపిలు , జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీటిసిలు, సర్పంచ్ లు, వార్డ్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు మరియు వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు,వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని దద్దాల నారాయణ యాదవ్ కోరారు.



## పోలవరం నిర్వాసితుల సభను జయప్రదం చేయండి

ఎటపాక /డిసెంబర్ 09(జనం రిపోర్టర్): అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంపు మండలాల పోలవరం నిర్వాసితుల సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈనెల 10 వ తేదీ నా పశ్చిమ గోదావరి జిల్లా, వేలేరుపాడు మండలములో జరిగె నిర్వాసితుల సదస్సుకు వేలాది గా తరలి రావాలని కార్యకర్తలకు, నిర్వాసితులకు పిలుపునిచ్చారు.

## ఎల్ ఎస్ పి సి ఓరియంటల్ శిక్షణ తరగతులు



రేపల్లె డిసెంబర్ 9 జనం రిపోర్టర్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఎల్ ఎస్ పి సి ఓరియంటల్ ట్రైనింగ్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు సోమవారం ఆమె మాట్లాడుతూ ఓరియంటల్ ట్రైనింగ్ క్లాసులకు మండలంలోని వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు వీఆర్వోలు గ్రామ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆమె తెలియజేశారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు 10 ,11 తేదీల్లో గంగడి పాలెం పేటేరు 1 రాజు కాలవ బేతపూడి 1 అరవపల్లి మోడల్ గుంట గ్రామాల సర్పంచులకు శిక్షణ ఉంటుందన్నారు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణ కార్యక్రమానికి రానవసరం లేదన్నారు 12 ,13 బేతపూడి 2 తుమ్మల పెనుమూడి సింగుపాలెం పేటేరు మోర్లవారిపాలె గ్రామాల సర్పంచులకు 16 ,17 తేదీల్లో కైతే పల్లి చౌడయ్యాపాలెం నల్లూరు నార్త్ కామరాజు గడ్డ నార్త్ విరాట్ లంక గ్రామ సర్పంచులకు 18, 19 తేదీల్లో వడ్డీ వారి పాలెం ఉప్పూడి చాటర్ గడ్డ కారుమూరు పోటు మెరక గుడ్డికాయలంక గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు . ప్రతి రోజు మండల స్థాయి అధికారులు వీఆర్వోలు కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆమె తెలియజేశారు.

## పొన్నూరులో నేడు ప్రపంచ వికలాంగుల దినోత్సవం



పొన్నూరు డిసెంబర్ 9 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమం జరుగునని ది పొన్నూరు నియోజకవర్గం వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురుగుల సాంబశివరావు, సెక్రటరీ రాంబాబు నాయక్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కార్యాలయంలో సంఘ సభ్యులకు వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, స్థానిక అధికారులు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, ప్రత్యేక చట్టాలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బస్సు పాస్ , రైల్వే పాస్ లు అప్లై చేయబడును అవి అప్లై చేసుకున్న వాళ్లు సదరన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ రెండు ఫోటోలు తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమ సంక్షేమ సంఘం సభ్యులు దారా రామారావు, షేక్ సుభాని, కందుల బుల్లి వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ విజయ్ కుమార్, కత్తి గోపీకృష్ణ, పోల్ రాజు , తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన ఆయాకు న్యాయం చేయాలి....

నిర్లక్ష్యంగా,నియంతగ వ్యవహరిస్తున్న ఐసిడిఎస్ అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి....

అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఎం.ఎ.గౌస్, మద్దెల దినేష్ లు....



**రామగుండం/డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని విఠల్ నగర్ అంగన్వాడీ కేంద్రం (113)లో గత 12 ఏళ్లుగా హెల్పర్గా పని చేస్తున్న జగదీశ్వరి ఆయా కు అంగన్వాడీ టిచర్ గా ఇవ్వకుండా అన్యాయం జరిగిందని, స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో గత కొన్ని రోజుల నుండి ఆమెకు మద్దతుగా అంగన్వాడీ టీచర్లు, సహాయకులు నిరసన చేయడం, పత్రికల్లో రావడం జరుగుతుందని, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. ఏ గౌస్, డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ లిమద్దెల దినేష్ లు పేర్కొన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలేక్టర్ వేణు కు జగదీశ్వరి ఆయాకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇచ్చి విన్నవించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ... జగదీశ్వరి అనే మహిళ హెల్పర్గా పని చేస్తున్న సెంటర్కు సంబంధించిన టీచర్ వేరే ప్రాంతానికి బదిలీ అయిందని, తనకు పదో తరగతి అర్హత ఉందని, ఇదే సెంటర్కు తనను ప్రమోట్ చేయాల్సి ఉండగా, మార్కండేయ కాలనీలోని ఓ సెంటర్లో విధులు నిర్వర్తిస్తున్న మరో హెల్పర్ కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడి, డబ్బులు తీసుకొని ప్రమోట్ చేశారని ఆరోపణలు ఉన్నాయని, కాగా ఈ వ్యవహారం పై ఇటీవల జిల్లా కలెక్టర్ కు కూడా జగదీశ్వరి ఆయా ఫిర్యాదు కూడా చేసినప్పటికీ సంబందించిన శాఖ, ఉన్నతాధికారులైన డి.డబ్ల్యు ఓ, స్థానిక సి.డి.పి.ఓ లు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. విఠల్ నగర్ కేంద్రంలోని జగదీశ్వరి అనే ఆయాకు పదోన్నతి ఇవ్వడంలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు హెల్పర్లు అరోపిస్తున్నారని, ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ మీరు పూర్తి స్థాయి సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయట పడుతాయని, అంగన్వాడీ హెల్పర్లు టీచర్లు ఆందోళనలు నిరసనలు తెలుపుతున్న సిడిపిఓ కార్యాలయంలో ఉన్నప్పటికీ కూడా బయటకు రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, మంత్రులు, ఎమ్మెల్యేతో మాత్రమే మాట్లాడుతా అని నా గురించి మీకు తెలియదని స్థానిక సి.డి.పి.ఓ అంగన్వాడీ టిచర్లను, ఆయాలను బెదిరింపు లకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఇటీవల పని ఒత్తిళ్లతో పాటు వేధింపులు కూడా ఎక్కు వైనట్లు ఆరోపణలు వస్తున్నాయని, స్థానిక సిడిపిఓ, యుడిసి, డి డబ్ల్యుఓ పై సమగ్ర విచారణ చేయాలని, ఇట్టి సమస్య పై విజిలెన్స్ విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు అండగా ఉండవలసిన సిడిపిఓ, యూడిసి లు అనేక అవినీతి కి పాల్పడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిని వెంటనే ఈ ప్రాంతం నుంచి విచారణ చేసి బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలకు కిరాయి కూడా సుమారు 10 నెలల నుండి కిరాయిలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంగన్ వాడిలు అప్పులు చేసి కిరాయిలు కడుతున్నారని వారికి ప్రభుత్వం నుండి రెంట్లు వచ్చే విధంగా చూడాలని మరియు విటల్ నగర్ అంగన్వాడి కేంద్రంలోని ఆయా జగదీశ్వరి కి న్యాయం చేసి ఆమెకు అంగన్వాడి టీచర్ గా పదోన్నతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఐసిడిఎస్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతి చెందిన రామగుండం రైల్వే కార్మికుని కుటుంబానికి 7 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేత...



**రామగుండం/డిసెంబర్ 09(జనం రిపోర్టర్):** రామగుండం రైల్వే వర్క్ షాప్ లో విధినిర్వహణంలో 01-జులై-24న. మృతిచెందిన బంపట్ల ప్రసాద్ కుటుంబానికి, 7 లక్షల రూపాయలు అష్టపరిహారం ఇవ్వడానికి, ధనలక్ష్మి ఇంజనీరింగ్ ఎంటర్ప్రైజెస్ కాంట్రాక్టర్ ఒప్పుకోవడం జరిగింది. ఒప్పందం చేసుకున్న ప్రకారంగా సోమవారం రైల్వే డిపో వద్ద మృతుని తల్లి బంపట్ల పార్వతి, కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు, సిఐటియు నాయకులు, రైల్వే అధికారుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. అందులో 2 లక్షల రూపాయలు నగదు రూపేనా. మిగతా 5 లక్షల రూపాయలు బంపట్ల పార్వతి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగింది. నష్టపరిహారం రావడానికి సహకరించిన రైల్వే కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అధికారులు, సిఐటియు, కాంగ్రెస్ నాయకులకు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి రామకృష్ణ సిఐటియు అనుబంధ రైల్వే రైల్వే కాంటాక్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం రామాచారి, అడ్వైజర్ ఎన్. బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, ఉపాధ్యక్షులు ఎండి యాసిన్, కోశాధికారి ఎం. తిరుపతి, మృతుని కుటుంబ సభ్యులు బంపట్ల పార్వతి ,రాజు , కాంట్రాక్టర్ ప్రతినిధి నర్సింగారావు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ కృషివల్లే తెలంగాణ ఏర్పడింది

టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం డిసెంబర్ 9 జనం రిపోర్టర్: సోనియా గాంధీ కృషివల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి, దేశం కోసం ధైర్యంగా నిలబడిన ఉక్కు మనిషి, ధైర్యశీలి,60ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు.సోనియా గాంధీ ఆశయాలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసిల్ల నర్సింగరావు,రావుల రాంబాబు బొడ్డు ప్రసాద్,సుంకరి రమేష్, పుల్ల శోభన్ బాబు, మహేశ ప్రవీణ్ కుమార్, ఆకారపు ప్రవీణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, అల్లం విజయ్ కుమార్, శివ, ప్రణీత్, ప్రణయ్, మణికంఠ, అక్షయ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## నవకోటి జప నవ వింశతి 29 వ పూర్ణహుతి మహా యిజ్ఞం



రేపల్లె డిసెంబర్ 9 జనం రిపోర్టర్: బ్రహ్మశ్రీ సద్గురు శివకేశవ జగన్నాథ స్వామి వారి దివ్య అనుగ్రహంతో మాతృశ్రీ కోటేశ్వరమ్మ (అమ్మ) మాతృశ్రీ లక్ష్మీకాంతమ్మ (అమ్మ) గార్ల దివ్య ఆశీస్సులతో బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాథ స్వామి ఆశ్రమ సేవా సమితి పొన్నూరు వారి ఆధ్వర్యంలో నవకోటి జప నవ వింశతి(29వ) పూర్ణ హుతి మహా యజ్ఞంలి ది.11-12-2024 బుధవారం నుండి 15-12-2024 ఆదివారం వరకు వేదిక: రుక్మిణి సత్యభామసమేత శ్రీ వేణుగోపాల రెడ్డి స్వామి మరియు సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల ఆలయ ప్రాంగణము నిజాంపట్నం, బాపట్లజిల్లా గౌరవ అధ్యక్షులు రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు మోపిదేవి వెంకటరమణ రావు మాజీ రాజ్యసభ సభ్యులు. మాజీ మంత్రివర్యులు యజ్ఞ కమిటీ అధ్యక్షులు ఆలపాటి సాంబశివరావు, థ" సుజాత గార్లు, బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆలమూరి వెంకట కృష్ణారావు, థ"భాగ్యలక్ష్మి నిజాంపట్నం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు యజ్ఞం కమిటీ ప్రధాన కార్యదర్శి: తనుగుంట్ల కృష్ణమోహన్ (సతీష్),థ"సత్యవతి గార్లు భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## యువత అనుకుంటే ఏదైనా సాధించావచ్చు

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం రిపోర్టర్): వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ని వారి నివాసంలో కలిసిన అల్తాఫ్.... ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితంలో వెలుగులు నింపాలని ఉదేశ్యంతో టీచర్ పోస్టు భర్తీ చేయడం జరిగింది..ఇందులో భాగంగా ఇటీవల జరిగిన ఎస్ జి టి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం పొందిన అల్తాఫ్... కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే తనకు ఉద్యోగం వచ్చిందని ప్రజా పాలనలో నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు ఉందని నిరుపేద కుటుంబం నుండి వొచ్చిన తనకు ఉద్యోగం రావడం చాలా సంతోషం అని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల.రేవంత్ రెడ్డికీ మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ కి ధన్యవాదములు తెలిపిన అల్తాఫ్... ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి అల్తాఫ్ ను శాలువాతో సన్మానించారు.

## ఈనెల 16వ తేదీ నుండి జనవరి 13 తేదీ వరకు శ్రీవారికి విశేష అర్చనలు



రేపల్లె డిసెంబర్ 9 జనం రిపోర్టర్: రేపల్లె,ఉప్పూడి రోడ్ లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము లో ది 16-12-2024 సోమవారం నుంచి ది.13-01-2025 సోమవారం వరకు ధనుర్మాసం సందర్భముగా శ్రీవారికి విశేషార్చనలు జరుగును. అని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు సోమవారం ఆ యన మాట్లాడుతూ ది.16-12-2024 ఉదయం గం.6.48 ల కు ధనుస్సంక్రమణం అయిన పిదప ఉదయం గం.7.00 లకు పుణ్యాహవచనము, శ్రీవారికి నిత్యారాధన, సహస్రనామార్చన జరిపి, గం.8.00 ల కు తిరుప్పావై పారాయణం, 8.30 ల కు నీరాజనం, మంత్రపుష్పం,తీర్ధ ప్రసాద గోష్ఠి జరుగును. తదుపరి ది 17-12-2024 మంగళవారం నుంచి ఉదయం గం 3.50ల కు సుప్రభాత సేవ నిత్యారాధన,గం. 4.30 ల కు సహస్రనామార్చన,గం.5.00 ల కు తిరుప్పావై గం.5.30 ల కు నీరాజనం, మంత్రపుష్పం ,తీర్ధ ప్రసాద గోష్ఠి జరుగును ఇంకనూ ఈ ధనుర్మాసం విశేషములలో భాగముగా, ది 03-01-2025 శుక్రవారం ఉదయం గం.5.00 ల కి శ్రీవారికి పంచామృత అభిషేకంది.10.01.2025 శుక్రవారం "ముక్కోటి ఏకాదశి" సందర్భము గా "ఉత్తరద్వార దర్శనం"ది.13-01-2025 సోమవారం "భోగి" పర్వదినాన శ్రీ గోదా రంగనాయక కళ్యాణం జరుపబడును ఈ ధనుర్మాసం నెల రోజులు తమ గోత్ర నామము ల తో అర్చన జరిపించ దలచిన భక్తులు తమ పేర్లు నమోదు చేయించుకోగలరు.నెల రోజులు పూజ, ఒకరోజు ఉభయం (ప్రసాద దాతలు ) గా రుసుము రూ.1116 నెల రోజులు మీ గోత్ర నామాలతో పూజ జరిపి ,మీరు కోరిన రోజున మీ పేరున ప్రసాద వితరణ చేయబడును.ఉభయం చేయించ దలచిన రోజు ముందుగా తెలిపి, శ్రీవారి ఆలయమునకు విచ్చేసి ఉదయం 5.30 కు జరిగే గోష్ఠి లో పాల్గొని ప్రసాదము నేరుగా పొందలసినది గా మనవి.ఈ ధనుర్మాస పూజ లో పాల్గొనదలచిన భక్తులు తమ గోత్ర నామములు దేవాలయం వద్ద నేరుగా కానీ, ఉదాహరించిన నెంబర్లలో కానీ సంప్రదించి నమోదు చేయించుకోగలరు 9866943423, 9491231430..

## ఏకే 47 క్రికెట్ జట్టుకు షూస్ పంపిణీ



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9( జనం న్యూస్ ప్రతినిధి ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ లో జరగనున్నసింగ్ సూర్మి క్రికెట్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్న ఎ కే 47 క్రికెట్ జట్టుకు పీపుల్స్ న్యూస్ దినపత్రిక చైర్మన్ , ఎండి, కె. శ్రావణ్ కుమార్ ఆయన కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ షూస్ ను పంపిణీ చేశారు. గాజుల రామారామరంలోని. ఎల్లమ్మ బండ కేటీఆర్ లోని ఆటగాళ్లకు స్పోర్ట్స్ షూస్ లేకపోవడంతో విషయం తెలుసుకున్న పీపుల్స్ న్యూస్ దినపత్రిక చైర్మన్, ఎండి, కె. శ్రావణ్ కుమార్ గాజులరమారం లోని దినపత్రిక కార్యాలయంలో జట్టు సభ్యులైన 12 మందికి షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, ఎండి కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జరగనున్న టోర్నమెంట్లో ఏకే 47 జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఛాంపియన్షిప్ గా నిలవాలని ఆకాంక్షించారు. మున్ముందు క్రీడాకారులకు మరేదైనా సహాయం కావాలంటే తనను సంప్రదించొచ్చు అన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరూ చైర్మన్, ఎండి కే శ్రావణ్ కుమారును శాలువాతో సన్మానించారు. అనంతరం కేటీఆర్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ కరణ్ సింగ్ మాట్లాడుతూ తమ కాలనీలోని జట్టు క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నందుకు షూస్ లేవని తెలుసుకొని 12 మంది సభ్యులకు బూట్లు అందజేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని. శ్రావణ్ కుమార్ ఆకాంక్షించినట్లు తప్పనిసరిగా ఏకే 47 జట్టు అత్యుత్తమంగా ప్రదర్శన చేసి కప్పుతో తిరిగి వచ్చేలా ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు.



# మార్షల్ ఆర్ట్స్ లో నర్వ విద్యార్థుల ప్రతిభ



అమరచింత (నర్వ) డిసెంబర్ 9 జనం రిపోర్టర్: గోల్డ్ మెడల్ అందుకున్న మారుమూల విద్యార్థులు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వైష్ణవి,గంగోత్రిలు ప్రతిభ కనబరచి ఒకరు గోల్డ్ మెడల్ ఒకరు సిల్వర్ మెడల్ సాధించారు.హైదరాబాదులోని యూసుఫ్ గూడా లో ఆదివారం నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ కరాటే కటాస్ విభాగంలో ఈ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మెడల్స్ అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ అనేది మనల్ని మనం రక్షించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్,ఉపాధ్యాయులు మన్యం,రఘు, ప్రకాష్,రాజు,మల్లేష్,మురళీ ప్రసాద్,శ్రీశైలం,విజయ్ కుమార్, సురేష్,స్నేహ,పిడి స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ కృషివల్లే తెలంగాణ ఏర్పడింది

## అధ్యక్షులు రామంచ ప్రభాకర్



హసన్ పర్తి మండలం డిసెంబర్ 9 జనం రిపోర్టర్ : సోనియా గాంధీ కృషివల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ అన్నారు.సోమవారం హసన్ పర్తి మండలంలోని గ్రామం జయగిరి లో గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి, దేశం కోసం ధైర్యంగా నిలబడిన ఉక్కు మనిషి, ధైర్యశీలి,60ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు.సోనియా గాంధీ ఆశయాలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు ఆలేటి కుమారస్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణు కుంట్లప్రవీణ్,బీసీ సెల్ అధ్యక్షులు పిట్టల రాజ్ కుమార్,కొత్తకొండ వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, గీకురు గట్టు స్వామి,పంజాల సాంబరాజు గౌడ్, కొత్తకొండ రవి గౌడ్, బొజ్జ కుమారస్వామి, పోగుల రాజ్ కుమార్, పంజాల పరమేశ్వర్ గౌడ్, యాటకాలు ఐలయ్య, పల్లె కుమార్, కొంగోటి రాజు, కొంగంటి మొగిలి,ఆర్ కమలాకర్, గొర్రె సందీప్, ఆర్ జెండర్, రామంచ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో రెండు ఫిర్యాదులు.



మొగల్తూరు,డిసెంబరు9. జనం రిపోర్టర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు అందినట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. మొగల్తూరు పంచాయతీ కొత్తకాయల తిప్ప గ్రామంలో రహదారికి అనుకుని కరెంట్ స్థంబాలు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని వాటిని మార్చాలని ఒకరు, కాళీపట్నం కు చెందిన ఒకరు తన తండ్రి మృతి చెందినా పంచాయతీలో ఇంటి పన్ను తన తండ్రి పేరునే వస్తుందని తన తల్లి పేరున పంచాయితీ కు పన్ను పేరుమార్పు కోసం ధరఖాస్తు చేసిన సమస్య పరిష్కారం కావడం లేదని మరొకరు ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రిశూల పాణి, ఈవోపిఆర్డీ నవీన్ కిరణ్ వ్యవసాయ అధికారి రహీం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ , విద్యుత్ శాఖ ఏ ఈ త్రిమూర్తులు,వార్డెన్ విద్యాసాగర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు మేలు



మొగల్తూరు,డిసెంబరు9. జనం రిపోర్టర్: రసాయనాలు వేయకుండా జీవామృతం, వివిద కషాయాలు ద్వారా పండించిన కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది పండించిన కూరగాయల స్టాల్ ను ఏర్పాటు చేశారు. మొగల్తూరు పరిసర గ్రామాల్లో పండిండిచన వంకాయలు, బీరకాయలు, బెండ, ఆనప, తోటకూర, గుమ్మడి కాయలు ఈస్టాల్లో విక్రయించారు. ఈస్టాల్లో మండల స్థాయి అధికారులు, వివిద శాఖల ఉద్యోగులు కొనుగోలు చేశారు.

## చాకల రాఘవను బెదిరించిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి



నార్పల/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): దౌర్జన్యపరుల బెదిరింపులకు భయపడి ఊరు వదిలి వెళ్ళిపోయిన చాకల రాఘవ కు పోలీసు అధికారులు న్యాయం చేయాలని రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రాఘవ ఇంటివద్ద పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. రాఘవ తన సొంత స్థలంలో పిల్లల భవిష్యత్తు కోసం ఇల్లు కట్టుకుంటే గ్రామంలోని కొందరు ఓర్చుకోలేక బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దౌర్జన్యపరుల బెదిరింపులకు భయపడి రాఘవ ఊరు వదిలి వెళ్ళిపోయారని, పోలీసులు రాఘవ ఆచూకీ తెలుసుకొని తన భార్య పిల్లలకు అప్పగించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పెద్ద పెద్దన్న, సుధాకర, బాణాల నారాయణప్ప, నాగప్ప, పాపన్న, గూగూడు ఆదినారాయణ, చిన్న బయన్న ఇతర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీత ఔపాసకులకు సత్కారం



నార్పల/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): భగవద్గీత లోని 18 అధ్యాయాలు, 700 శ్లోకాలను కంఠస్థం చేసిన ఔపాసకులకు టీటీడీ దేవస్థానం వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించి సత్కరించారు. బహుమతులను అనంత ఆర్డిఓ కేశవ నాయుడు చేతుల మీదుగా అందించారు. మొదటి బహుమతిని నార్పల గ్రామానికి చెందిన బోనాల శాఖల నారాయణప్పకు అందించారు. ద్వితీయ బహుమతి బయన్నకు, తృతీయ బహుమతి నల్లపరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పనికి ఆహార పథకం నిధులు స్వాహా పై ఫిర్యాదు



బాపట్ల /డిసెంబర్ 09(జనం రిపోర్టర్): జాతీయ ఉపాధి హామీ పథకం పనికి ఆహార పథకం సొమ్మును స్వాహా చేసిన వారిపై విచారణ జరపాలని బీజేపీ నాయకులు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కు ఫిర్యాదు చేశారు.పీజీ అర్ ఎస్ కార్యక్రమంలో బీజేపీ ఓ బీసీ మో ర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కి లి గడ్డ శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అంద చేశారు.కొన్ని రోజులు మాత్రమే పని చేయించి ఫోటోలు తీసుకున్నారు.తర్వాత పని చేయించకుండా నిధులు స్వాహా చేసినట్లు ఆరోపించారు.దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

## రాహుల్ బాబా ప్రియాంక బేగం మెప్పుకోసం

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చెయ్యకుండా

# సోనియా విగ్రహ ఆవిష్కరణ చేసినట్టు ఉంది



హన్మకొండ /డిసెంబర్ 09(జనం రిపోర్టర్): హన్మకొండ జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారం ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9వ తేదీ సందర్భంగా రాహుల్ బాబా ప్రియాంక బేగం మెప్పుకోసం విధేశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్య మంత్రి పదవి పదిలం చేసుకోవడానికి ముందు జాగ్రత్త లో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయకుండ తెలంగాణ సచివాలయం సోనియా జన్మదినం సందర్భంగా సోనియా విగ్రహం ఆవిష్కరణ చేసినట్టు ఉన్నదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఇప్పటికైనా తెలంగాణ మేధావులు పత్రిక మిత్రులుఉద్యోగం నిరుద్యోగులు ఒక్కసారి ఆలోచించండి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లినే అగౌరవ పరిచరానేది ప్రజలు ప్రజాసంఘాలనాయకులు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదానీ అన్నారు ఇప్పటికైనా ప్రజలు మేధావులు రేవంత్ రెడ్డి తెలంగాణ భూమాతే తెలంగాణ తల్లి కానీ తెలంగాణ వ్యతిరికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి కి బదులుగా ఇటలీ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రాంతం లోనే తీరుగా కుండా చెయ్యాలని అన్నారు అదేవిదంగా బంగారు కత్తి మేడకోసుకుంటే మన ప్రాణం పొయ్యేది ఎంత నిజమో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1200వందల తెలంగాణ కోసం భలి దానాలు చేసుకోవడానికి కారణం అయినా సోనియా గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సోనియా కు తాకట్టు పెట్టింది అంతే నిజం అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# తెలంగాణ విగ్రహ మార్పుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వినూత్న నిరసన చేపట్టిన రఘువీర్ సింగ్

## పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి, డిసెంబర్ 9, జనం, రిపోర్టర్: జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ నల్ల కండువాలు ధరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను నిరసిస్తూ నల్ల కండువాలు, చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని నిరసన చేపడుతున్నామన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్నట్లు చెప్పుకుంటుంటే, తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నాడనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 420 హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేసే హక్కు ఎవరు ఇచ్చారనీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ అంటే బతుకమ్మ, బతుకమ్మ అంటే తెలంగాణ అనీ అలాంటిది బతుకమ్మ లేకుండా దేవతా మూర్తి స్వరూపంలో తలకు కిరీటం, చెవులకు పోగులు, ముక్కుపుడక తో అచ్చం దేవత లాగా, ఒక అమ్మవారి లాగా, ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ ప్రజల మనోభావాలకు సంస్కృతి, సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎలా ఏర్పాటు చేస్తారనీ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహంపై ఎవరూ అభ్యంతరం చెప్పక్కున్నా కుట్ర పూరితంగా మార్పు చేశారనీ ఆరోపించారు. యావత్ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల కుట్ర బుద్ధిని గమనిస్తున్నారనీ, ఇక నుండి ప్రతి రోజూ ప్రజలనుండి నిరసనలు ఎదుర్కొంటారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ దినోత్సవాలు కాదు, వంచన దినోత్సవాలు జరుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసే వరకు ఇక నుండి ప్రతి రోజూ నిరసనలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టో అంటే ఒక బైబిల్ భగవద్గీత కురాన్ గా భావించి ఓట్లు అడగాలని చెప్పిన ఓ రేవంత్ రెడ్డి ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెప్తావని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల నాయకులు వీసారపు వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, కన్నం రమేష్, పూరెల్ల గంగయ్య గౌడ్, లక్కాకుల శ్రీనివాస్, నారగోని శంకరయ్య, రేశవేని మల్లేశం, ర్యాకం భాస్కర్, కొత్త శ్రీధర్ నాయకులు సంకెండ్ల లక్ష్మణ్, మెండ మల్లేశం, బండి రాజిరెడ్డి, కొండపల్లి కృష్ణమూర్తి, జెకె యాదవ్, మల్లెత్తుల కనకయ్య మల్లెత్తుల మల్లేశం, కామల్ల లచ్చయ్య, సంతోష్, ఆయిల్ల రాజయ్య, ఎండి షాబోద్దీన్, గుమ్మడి మల్లయ్య, ఒల్లాజి స్వామి, మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ అంకూస్, పెద్ది భరత్, మేర శ్రీను, గంగిపల్లి శ్రీను, మల్లెత్తుల నర్సయ్య, బాణాల కొంరయ్య, మానుమండ్ల సంపత్ నాయకులు మల్లెత్తుల రమేష్, తాజోద్దీన్, గంగిపల్లి మల్లయ్య, బొంగాని శంకరయ్య, అమరగాని పర్శయ్య, చుక్క స్వామి, ఎండి అన్వర్, పాతకుల సాయి, అరికిళ్ల శంకర్, మోదుంపల్లి భూమయ్య, కటికం నర్సయ్య, లంక తిరుపతి, ఒల్లాజి శ్రీను స్వామి, మహేష్, వేణు అబ్బమియా తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసిన- అంతర్గా పోలీస్ శాఖ....

## సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.....

## తాజా మాజీ సర్పంచ్ బండారి ప్రవీణ్ కుమార్....

రామగుండం /డిసెంబర్ 09(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళతారని ఉద్దేశంతో, సర్పంచులను అంతర్గాం పోలీస్ అధికారులు మండలంలోని సర్పంచ్ లను అరెస్టు చేయడం జరిగిందని సర్పంచ్ బండారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండారు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు గడిచిపోయిన,ఇదివరకు మేము గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం, ప్రజల బాగోకుల కోసం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వము నుండి బిల్లులు రాకపోయినా, మా సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధికి వివిధ పనులను చేపించడం జరిగింది. సర్పంచి పదవి కాలం పూర్తి అయిపోయినప్పటికీ మా పెండింగ్ బిల్లులు మాకు ఇప్పించకపోవడం పట్ల మేము రాష్ట్రవ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. దీనిలో భాగంగానే మేము సర్పంచ్ల గోస చలో అసెంబ్లీ వెళుతుంటే ప్రభుత్వం మమ్మల్ని అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసు బందోబస్తు పెట్టి,పోలీసులతో అక్రమ అరెస్టులు చేపించడం సరైనది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే అమలు చేసి, రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందించాలని, అందించని యెడల ఇలాంటి ఎన్ని అక్రమ అరెస్టు చేసిన అక్రమ అరెస్టులకు భయపడకుండా, మళ్లీ ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, సర్పంచ్ బండారు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు బండారి ప్రవీణ్ కుమార్,ధరణి రాజేష్,కొల్లూరి సత్య-సతీష్, అందే మల్లేష్,వివిధ గ్రామాల సర్పంచులుపాల్గొన్నారు.

# కరెంటు వైర్ తెగిపడి ఆకనపల్లి గ్రామానికి చెందిన గెల్లు చంటయ్య రెండు గొర్రెలు మృత్యువాత....





రామగుండం /డిసెంబర్ 09(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన గెల్లు చంట్టయ్య యాదవ్ అనే వ్యక్తి తన గోర్లను రోజు మాదిరిగానే మేతకు తీసుకొని తిరిగి సాయంత్రం ఇంటికి తీసుకురావడం జరుగుతుంది. అదే క్రమంలో బ్రాహ్మణ పెల్లి శివారులో, మాడ ప్రభాకర్ రెడ్డి అనే రైతు పొలం వద్ద ఆకనపల్లి విద్యుత్ ఉపకేంద్రం కు సంబంధించిన 33 లెవెన్ కె.వి ఇచ్చిన వైర్ తెగి పడడంతో అటువైపుగా వెళుతున్న గెల్లు చంటయ్య యాదవ్ అతని రెండు గొర్రెలపై వైరు తెగి పడడంతో అక్కడికక్కడే ఆ రెండు గొర్లు మరణించడం జరిగిందని, ఆకనపల్లి గ్రామానికి చెందిన గెలు.చంటయ్య యాదవ్ తెలిపారు.కావున ప్రభుత్వం స్పందించి బిజెపి లో పేరులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధితుడు గెలు.చంటయ్య యాదవ్ అతని ఆవేదనను వ్యక్తం చేశారు.

# జూలపల్లిలో మాజీ సర్పంచ్ లను ముందస్తు అక్రమ అరెస్ట్

## -అసెంబ్లీ ముట్టడి దృష్టిలో పెట్టుకుని అరెస్టు

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతి బస్




జూలపల్లి, డిసెంబర్ 9, జనం, రిపోర్టర్: జూలపల్లి మండలం లోని మాజీ సర్పంచ్ లని జూలపల్లి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తిసుకెళ్లారు. ఇట్టి అక్రమ అరెస్ట్ విషయం పైన మాజీ సర్పంచులు ఈ ప్రభుత్వానికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, పనిచేసిన బిల్లులను వెంటనే




సర్పంచులకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతి బస్ మాట్లాడుత ఇందిరమ్మ రాజ్యం అంటే ముందస్తు అరెస్ట్ లేనా అంటే ఇదేనా ప్రజా ప్రభుత్వం ముఖ్య మంత్రి ప్రజా ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రతి పక్షల నాయకులను తిట్టే మీద ఉన్న శ్రద్ధ గ్రామంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల చెల్లింపుల మీద లేదు అని తీవ్రంగా విమర్శలు చేశారు. మొన్నటికి మొన్న పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన అబద్దాల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వర్లు చేస్తాను, అన్న ముఖ్య మంత్రి తెలంగాణ రాష్టం లో 33 % ఉన్న మహిళా సర్పంచ్ లా మెడల పైన ఉన్న బంగారం బ్యాంక్ ల్లో కుదపెట్టుకొని గ్రామం లో పనిసేన పెండింగ్ బిల్లుల చెల్లింపటం పైన మాట్లాడక పొగ ఇంకా మహిళను కోటీశ్వర్లు చేస్తాను అనటం సిగ్గు సేటు అన్నారు. అదే ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకలను అరెస్ట్ చేయటం సరియైన పద్ధతి కాదని విమర్శించారు. తెలంగాణ రాష్టం లో ప్రతి ఒక్క సర్పంచ్ పెండింగ్ బిల్లులు ఇప్పించాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం, రాజయ్య, వీరేశం, ఎలిగేడు మండల సర్పంచులు కొండయ్య, కొండల్ రెడ్డి, మిగతా సర్పంచులు పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని

# తనిఖీ చేసిన లోకల్ బాడీ కలెక్టర్



అమరచింత వనపర్తి డిసెంబర్ 9 జనం రిపోర్టర్: అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం రాత్రి జిల్లా ఏ సి ఎల్ బి జిల్లా ఇంచార్జ్ లోకల్ బాడీ కలెక్టర్ యాదయ్య ,డిపిఓ సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని భోజనానికి వాడే సామాగ్రిని పరిశీలించారు. భోజనాన్ని నాణ్యతగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయిల్ ప్యాకెట్లు గుడ్లను బియ్యాన్ని కూరగాయలను పరిశీలించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా చూసుకోవాలని ఎస్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆర్.డి.టి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# అవగాహన సదస్సు




గుడిబండ డిసెంబర్ 09 జనంరిపోర్టర్: గుడిబండ మండలం పరిధిలో ఎస్.రాయపురం గ్రామంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికడదాం- బాల్యాన్ని రక్షిద్దం అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిబండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి సి.డి.పి.ఓ డాక్టర్ జి.శాంతలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలం గుడిబండ మండలాన్ని తీర్చిదిద్దాలి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరకంగా ఒత్తిడికి గురి అవుతారు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ చేయాలని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు అని ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా విధించబడుతుంది. లైంగిక నేరాల నుండి బాలలకు రక్షణ చట్టం,2012 కుడా వర్తిస్తుందని ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 100 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారు అని తెలిపారు.ఆర్.డి.టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ బాలయ్య లు బాలవిహాలు చేయడం చట్టారీతి నేరం తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించి ఉన్నత స్థాయికి గమ్యం చేరుకోవాలనిదృఢకల్పంతో ఆర్డిటి సంస్థ విద్యార్థులు అనేక విధాలుగా బడుగు బలహీన వర్గాలకు పుస్తకాలు చదువుకోడానికి కృషి చేస్తోంది కావున ప్రతి ఒక్కరు బాగా చదివి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా ఎదగాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు రామమూర్తి,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ కమలమ్మ, అంగనవాడి కార్యకర్తలు లలిత,నరసమ్మ,ఇందిరమ్మ చిన్నారులుపాల్గొన్నారు

## సింగరేణిలో ఇంకెంతకాలం కార్మికుల శ్రమ దోపిడి...

### పిఏస్ సిడబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్....



రామగుండం/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): ఆర్ జి- 2 డివిజన్లోని 8వ. కాలనీలోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సెక్షన్ల వద్ద చలో అసెంబ్లీ ప్రచారం చేస్తూ, గేట్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లోప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం, ఆడేపు శంకర్, ఇనుగాల రాజేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికులు అత్యంత శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు. కార్మిక చట్టాల అమలు అనేది లేకుండా సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టు కార్మికులను కట్టుబానిసలుగా చూస్తున్నది. కార్మిక సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రంలో కార్మిక శాఖ మంత్రి లేని పరిస్థితి ఉన్నది. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకొచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నది. మేము రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నిస్తున్నాం. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అవసరం లేదన్నారు. లాభాల్లో వాటా ముఖ్యమంత్రి ప్రకటన చేశారు కానీ సింగరేణి యాజమాన్యం మాత్రమే చెల్లించిందన్నారు. ఇప్పుడు జీతాల పెరుగుదల ప్రకటన చేసిన నోటి మాట సహాయమే, ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన మాట నిలబడతది తప్ప రాష్ట్ర ప్రభుత్వం మీద ఈ బడ్జెట్ పడే అవకాశం లేదన్నారు. వేతనాల పెంపుదల నిర్ణయం ఈ అసెంబ్లీ సమావేశాలలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. 13న. చలో సింగరేణి పిలుపుకు కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని,తమ వేతనాలు పెంచుకునేందుకు ప్రభుత్వ మీద ఒత్తిడి తెచ్చేందుకు సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు, చలో అసెంబ్లీకి తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం, ఆడెపు శంకర్, ఇనుగాల రాజేశ్వర్, మంతిని దుర్గయ్య, లక్ష్మి, గట్టయ్య, మహేష్, రాయమల్లు, గట్టమ్మ పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలాల్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



అమరచింత/ ఆత్మకూర్/వనపర్తి డిసెంబర్ 9 జనం రిపోర్టర్: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను వనపర్తి జిల్లాలోని ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండల కేంద్రాలలో ఆ పార్టీ



నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ చౌరస్తా అమరచింతలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఉమ్మడి మండలాల నాయకులు కేకులు కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ నాయకులు కేజీ మహేందర్రెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైంగిక వేదింపులకు పాల్పడుతున్న పిఎంపి

### గతంలోనూ వేదింపులతో బయటపడ్డ వైనం.
### గ్రామస్థులు చొరవతో గతంలో సెటిల్మెంట్.
### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మరో సంఘటన



మొగల్తూరు. డిసెంబర్ 9 జనం రిపోర్టర్: మొగల్తూరులో ఆయనొక పేరుగాంచిన గ్రామీణ వైద్యుడు. అనారోగ్యాల భారిన పడిన వ్యాధి గ్రస్తులు వైద్యోనారాయణో హరి అన్నట్టు ఆయనను ఆశ్రయించి వైద్యం పొందుతున్నారు. అందుబాటులో ఉండటం, అనుభవ జ్ఞుడైన గ్రామీణ వైద్యుడుగా పేరొందాడు. కొద్దిపాటి రిస్క్ వైద్యం కూడా చేయగల సామర్థ్యం ఉండటంతో ఆయనను ఎక్కువమంది ఆశ్రయిస్తుంటారు. వైద్యసేవలు భావున్నా ఆయనకు మాత్రం చిలిపిచేష్టలు ఎక్కువ. మహిళా రోగు లను టార్గెట్గా చేసుకుని వైద్యం పేరుతో వారిపై చిలిపి చేష్టలకుపాల్పడటం అలవాటుగా మారింది. పది సంవత్స రాల క్రితం ఆయన వైద్యం చేస్తూ ఒక మహిళపై అత్యాచారానికి యత్నిస్తుండగా అది గమనించిన మహిళ బిగ్గరుగా అరవడంతో సంఘటనా స్థలం నుండి పరారయ్యాడు. వెంటనే గ్రామపెద్దలు కలగచేసుకుని ఆవైద్యుడు కి తగిన శాస్త్రి చేశారు. ఇలా, రెండు,మూడు చోట్ల ఇదే పరిస్థితి జరిగిన సంఘటనలున్నాయి. అవసరమైతే ఇంటింటికి వెళ్ళి వైద్యం చేసే ఈయన మహిళా పేషెంట్ విషయంలో మాత్రం ఆ ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడు తుండటం ఈయన నైజం. ఎన్ని సంఘటనలు చోటు చేసుకున్నా ఈ వైద్యుడుకి వక్రబుద్ధిమారడం లేదు. ఇటీవల కాలంలో ఒక మహిళా రోగికి వైద్యం చేస్తూ మళ్ళీ లైంగిక దాడికి యత్నించాడు. ఇది గమనించిన ఆ మహిళా బిగ్గరగా అరిచి గొడవ చేయడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆ వైద్యుడు భార్య, పిల్లలను తీసుకువచ్చి వాళ్ళముందే ఆవైద్యుడుకి దేహశుద్ధి చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇలాంటి వైద్యులపై సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

## డ్రైవర్ రాఘవ ఎక్కడ ?



/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): ఒక మంచి వ్యక్తిని మంచి వ్యక్తిగా గుర్తించని ఈ సమాజం... రాఘవ అనే వ్యక్తి ఒక చాకలి (రజక )కులానికి చెందిన వ్యక్తి తక్కువ కులానికి చెందినవాడేనే చులకన భావంతో అతన్ని చాలా ఇబ్బంది పెట్టారు కేవలం అతనొక చిన్న బిల్డింగ్ కట్టుకుంటున్నాడు...అది ఓర్వలేక ఇరుగు పోరుగు వారు మరి కొందరు బెదిరింపులు భరించలేక ఇల్లు వదిలి ఎటో వెళ్లిపోయాడు .. కరోనా టైంలో చావుకు సైతం లెక్కచేయకుండా ముందుండి బాధితులు ఆస్పత్రికి తరలించినావు ఎవరో ఏదో చేస్తారని భయపడి నీవు ఇలా పోవడం పద్ధతి కాదు నీకు మేమున్నాం ఎంతవరకైనా సరే ముందుంటాం నార్పల గ్రామ ప్రజలు సైతం నీ వెంటే ఉన్నారు దయచేసి ఎటువంటి అఘాయిత్యం చేసుకోవద్దు నార్పల లో ఆకుల వర్గీయులు మరియు ఆకుల ఫ్యామిలీ మరియు నార్పల మండల ప్రజలు ఎప్పుడైనా నీకే అండగా ఉంటారు దయచేసి నువ్వు ఎక్కడున్నా తిరిగి రావాలని కోరుకుంటున్నాము ఇట్లు ఆకుల ఫ్యామిలీ ఆకుల విజయ్ కుమార్ (బాబు) నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

## ఐసిఐ గోదావరిఖని శిల్పుల అధ్యక్షులు రమేష్ అబ్బా నాయకత్వంలో సభ్యుల శిక్షణ కార్యక్రమాల సమావేశం...



రామగుండం/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): ఐసిఐ గోదావరిఖని శిల్పుల అధ్యక్షులు రమేష్ అబ్బా నాయకత్వంలో సభ్యుల శిక్షణ కార్యక్రమాల సమావేశం జరిగినది... ఐ సి ఐ 2025 భవిష్యత్తులో జరిగే వ్యాపార నాయకత్వ, సామాజిక సేవ శిక్షణ యువ నాయకత్వం, మహిళా నాయకత్వం, విద్యార్థి నాయకత్వం అనే అంశాలపై చర్చ జరిగింది. ఎలా ముందుకెళదాం అలాగే మంచి స్పీకర్ అయ్యే అవకాశం, ట్రైనర్ అయ్యే అవకాశంలో మనలో ఎంతమంది రెయిన్ ద ట్రాన్స్ఫర్మ్ ట్రైనర్స్ వర్క్ షాప్ వెళ్లాలనుకునేవారు, 25 రోజుల ఆన్లైన్ వర్క్ షాప్, రెండు రోజుల ఆఫ్ లైన్ రెండు రోజులకు కరీంనగర్లో 4వేల రూపాయలు, హైదరాబాదులో 5,500 ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య, కోశాధికారి మేజిక్ రాజా, ఐసిఐ ముఖ్య సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్, విజయ శంకర్, డాక్టర్ శ్రీహరి, తదితరులు పాల్గొని చర్చించడం జరిగింది.

## కుమ్మరికుంట దయానందంను పరామర్శించిన దద్దాల

### వైద్య ఖర్చుల నిమిత్తం 20000 ఆర్థిక సహాయం అందించిన దద్దాల



(కనిగిరి డిసెంబర్ 9 జనంరి పోర్టర్ ): కనిగిరి మండలం బుడ్డారెడ్డిపల్లి పంచాయతీ కి చెందిన కుమ్మరి కుంట దయానందం యాక్సిడెంట్లో గాయపడి కనిగిరి శ్రీ హర్షిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆపరేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయనకు 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆవుల శ్రీనివాసరెడ్డిని పేషంట్ కుమ్మరి కుంట దయానందం ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ దంతలూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, హెచ్ఎం పాడు సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి రెడ్డి,మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసిన- అంతర్గా పోలీస్ శాఖ....

### సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.....
### తాజా మాజీ సర్పంచ్ బండారి ప్రవీణ్ కుమార్....




రామగుండం/డిసెంబర్ 09(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళతారని ఉద్దేశంతో, సర్పంచులను అంతర్గాం పోలీస్ అధికారులు మండలంలోని సర్పంచ్ లను అరెస్టు చేయడం జరిగిందని సర్పంచ్ బండారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండారు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు గడిచిపోయిన,ఇదివరకు మేము గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం, ప్రజల బాగోకుల కోసం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వము నుండి బిల్లులు రాకపోయినా, మా సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధికి వివిధ పనులను చేపించడం జరిగింది. సర్పంచి పదవి కాలం పూర్తి అయిపోయినప్పటికీ మా పెండింగ్ బిల్లులు మాకు ఇప్పించకపోవడం పట్ల మేము రాష్ట్రవ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. దీనిలో భాగంగానే మేము సర్పంచ్ల గోస చలో అసెంబ్లీ వెళుతుంటే ప్రభుత్వం మమ్మల్ని అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసు బందోబస్తు పెట్టి,పోలీసులతో అక్రమ అరెస్టులు చేపించడం సరైనది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే అమలు చేసి, రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందించాలని, అందించని యెడల ఇలాంటి ఎన్ని అక్రమ అరెస్టు చేసిన అక్రమ అరెస్టులకు భయపడకుండా, మళ్లీ ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, సర్పంచ్ బండారు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు బండారి ప్రవీణ్ కుమార్,ధరణి రాజేష్,కొల్లూరి సత్య-సతీష్, అందే మల్లేష్,వివిధ గ్రామాల సర్పంచులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



మడకశిర డిసెంబర్ 09 జనంరి పోర్టర్: మడకశిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 7వార్డు మాజీ కౌన్సిలర్ నారాయణప్పతో పాటు 30 కుటుంబాలు సోమవారం ఆర్.అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి పసుపు కండువా కప్పిపార్టీలోకిఆహ్వానించారు. ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు,చంద్రమౌళిఎన్. చంద్రశేఖర్, సాయిప్రణీత్, మాధవరాయుడు లక్ష్మీదేవి అన్నపూర్ణ జ్యోతి ఉమాదేవి రామలక్ష్మి రవిశంకర్అంజమ్మ రమాదేవి గంగమ్మ శారద ఆంజనేయులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సమన్వయంతో.పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ ఎదుగుదలకు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ 'మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

హైదరాబాద్, : ఆరు గ్యారెంటీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్ కోట్ల కొద్ది అప్పులు చేశారని ఆరోపించారు. నేడు అప్పులను తీర్చేందుకు కాంగ్రెస్ సర్కార్ బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ.. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే సంక్షేమ పతకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించేలా మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేశామని తెలిపారు. రూ.500లకే సిలిండర్ అందజేస్తున్నామని వెల్లడించారు జగ్గారెడ్డి. ఒకే దఫాలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీలపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని.. వారి దొంగ మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.

## అదానీ టీషర్ట్ ధరిస్తే..

### రాహుల్ ను పార్లమెంట్ లోకి అనుమతించారు



హైదరాబాద్, : శాసనసభ సమావేశాలు సజావుగా జరగకుండా చేయాలని పాలకపక్షం కుట్ర పన్నిందన్నారు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి. తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్షం సభకు రాకుండా చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. శాసనసభ బయటే ప్రధాన ప్రతిపక్షమైన మమ్మల్ని అడ్డగించడం దారుణం అని.. ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. మేము అదానీ - రేవంత్ ఉన్న టీషర్ట్ వేసుకుని సభకు పోతే తప్పేంటని ప్రశ్నించారు. మేము ఏ బట్టలు వేసుకుని రావాలనేది స్పీకర్ చెబుతారా..? అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. పార్లమెంటులో రోజూ రాహుల్.. అదానీ దుర్మార్గాల మీదనే మాట్లాడుతున్నాడని.. ఇక్కడ రేవంత్ - అదానీని వెనుకేసుకు వస్తున్నాడని ఆరోపించారు. అదానీకి తెలంగాణ సంపద దోచిపెట్టేందుకు రేవంత్ కుట్ర పన్నాడన్నారు జగదీష్ రెడ్డి. రామన్న పేట సిమెంట్ ఫ్యాక్టరీ, లగచర్లలో పరిశ్రమలు అదానీ కోసమేనని అన్నారు. రాహుల్ కూడా అదానీ టీ షర్ట్ ధరిస్తే పార్లమెంటు లోకి అనుమతించారు.. కానీ ఇక్కడ ఎందుకు అనుమతించరని నిలదీశారు. రాహుల్ గాంధీనే తాము అనుసరించామన్నారు. ఉభయ సభలు రేవంత్ నడువుతున్నాడా..? స్పీకర్, కౌన్సిల్ చైర్మన్ నడుపుతున్నారా..? అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. రాహుల్ ది ఒప్పు అయితే.. మేము చేసింది తప్పని స్పీకర్, చైర్మన్ ఎలా అంటారన్నారు. ప్రజా సమస్యలను బీఆర్ఎస్ సభలో లేవనెత్తకుండా చేయాలని ప్రభుత్వం మమ్మల్ని అడ్డుకుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రకటన డిసెంబర్ 9 న ఎలా వచ్చిందో అందరికీ తెలుసన్నారు జగదీశ్ రెడ్డి.

## టీటీడీని అభినందించిన సీఎం చంద్రబాబు



తిరుపతి సిటీ : తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం పట్ల ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టిటిడిని అభినందించారు. ఎక్స్ వేదికగా అభినందనలను పోస్ట్ చేస్తూ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్రమైన పండుగ తమ హఅదయాలను నింపడానికి అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ చిహ్నంగా పనిచేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారన్నారు. టిటిడి ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారని సిఎం అభినందించారు. ఈ ఏడాది తిరుచానూరులో వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28న ప్రారంభమై డిసెంబర్ 6 న ముగిశాయి. పంచమీ తీర్థం సందర్భంగా పవిత్ర పద్మ పుష్కరిణిలో వేలాది మంది భక్తులు పంచమి తీర్థ స్నానం ఆచరించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి యంత్రాంగం, జిల్లా పోలీసులు, తిరుచానూరు పంచాయతీ అధికారులు సమన్వయంతో భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు ఏర్పాట్లు చేశారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేయడం పట్ల సిఎం చంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత



తెలంగాణ : తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్త నెలకొంది. సోమవారం ఉదయం కేటీఆర్, హరీశ్ రావు సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అదానీ, రేవంత్ రెడ్డి ఫొటోతో కూడిన టీ షార్టులను ధరించడం పట్ల భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తూ గేటు వద్దనే అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారని కేటీఆర్ వారిని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బందికి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ప్రజాప్రతినిధులు నినదించారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ నిరసన చేసి నినాదాలు చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ నిరసనకు ముందు గన్పార్క్ వద్ద అమరులకు నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. ఆ తరువాత అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లారు. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది.

## రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం - ఆలస్యంగా రైళ్ల రాకపోకలు




కమలాపూర్ (హనుమకొండ) : రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో తలెత్తిన లోపంతో బల్లార్ష మీదుగా వెళ్లే రైళ్లన్నీ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్లో చాలాసేపు ఆగిపోయాయి. ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో సిగలింగ్ వ్యవస్థ స్తంభించింది. అన్ని ట్రాక్లపై ఎర్రబల్బులే వెలగడంతో ఆ సమయంలో బల్లార్ష వైపు నుంచి వచ్చిన రైళ్లను ఉప్పల్ స్టేషన్లో నిలిపివేశారు. అనంతరం స్టేషన్ మాస్టర్ పీఎల్ షీట్ (రైలు వెళ్లేందుకు అనుమతిపత్రం) ద్వారా రైళ్లను పంపించారు. కాజీపేట, వరంగల్ వైపు నుంచి వస్తున్న రైళ్లను హసన్పర్తి స్టేషన్ నుంచే వేగం తగ్గించి, లోకోపైలట్లతో వాకీటాకీల్లో మాట్లాడుతూ.. వారికి సూచనలు ఇస్తూ రైళ్ల రాకపోకలు సాగించారు. నాగ్పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్ప్రెస్ ఉదయం 9.49 గంటలకు వచ్చి ట్రాక్పై నిలిచిపోగా.. అరగంట తర్వాత అధికారులు పీఎల్ షీట్ రాసిచ్చి పంపించారు. అలాగే రాజధాని, ఇతర ఎక్స్ప్రెస్లు, గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు కూడా నిలిచిపోయాయి. సిర్పూర్ కాగజ్నగర్-సికింద్రాబాద్ సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ సుమారు 1.45 గంటల పాటు ఉప్పల్ సమీపంలో ట్రాక్పై నిలిచింది. కాగా అర్ధరాత్రి వరకు కూడా లోపాన్ని సరిచేయలేకపోవడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. కాజీపేట, సికింద్రాబాద్ల నుంచి వచ్చిన ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, సిగలింగ్, టెక్నికల్ విభాగాల అధికారులు, ఆర్పీఎఫ్ అధికారులు ఉప్పల్ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి గేటు నుంచి స్టేషన్ వరకు సిగ్నలింగ్ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇటీవల వేసిన కేబుల్లో ఎక్కడో లింక్ తెగిపోయిందని భావిస్తున్నారు.

### గేటు తెరవక వాహనదారుల అవస్థలు..

సిగ్నలింగ్ వ్యవస్థ స్తంభించడంతో హుజూరాబాద్-పరకాల నాలుగు వరుసల ప్రధాన రహదారి లెవల్ క్రాసింగ్ వద్ద ఉదయం నుంచి గేటు తెరవలేదు. దీంతో ఈ మార్గంలో కరీంనగర్ జిల్లా నుంచి మహారాష్ట్ర వైపు వెళ్లే బగ్గు లారీలు వంద వరకు నిలిపోయాయి. హుజూరాబాద్, పరకాల మధ్య తిరిగే బస్సులు రెండువైపులా ఉప్పల్ స్టేజీ వరకు వచ్చి ప్రయాణికులను దించేసి, తిరిగి వెనక్కి వెళ్లిపోయాయి. వాహనదారులు మరోమార్గం గుండా చుట్టూ తిరిగి రాకపోకలు సాగించారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి 7.30 ప్రాంతంలో గేటును తెరవడంతో వాహనాల రాకపోకలు సాగాయి.

## 'పూర్' కేటగిరీలో కొనసాగుతున్న గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గత నెలరోజుల కన్నా ఇప్పుడు గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయి. గాలి నాణ్యతలు తీవ్ర స్థాయి నుంచి.. వెరీ పూర్ కేటగిరీ.. ఆ తర్వాత.. కొన్నిరోజులుగా 'పూర్' కేటగిరీలో నమోదవుతున్నాయి. తాజాగా ఈరోజు (సోమవారం) ఉదయం 8 గంటల సమయంలో ఎక్యూఐ 231 వద్ద నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. అయితే గాలి నాణ్యతలు మెరుగుపడినా..దట్టమైన పొగ మంచు వల్ల దృశ్యమానత పరిమితంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. కాగా, ఢిల్లీలో కొన్ని ప్రాంతాలు అలీపూర్ 239, ఆనంద్పూర్ 276, అశోక్ విహార్ 254, బవానా 280, బురారి 220, సిఆర్ఆర్ఐ మథురా రోడ్ 152, డిటియు 196, ద్వారకా సెక్టార్ 8 : 291, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 242, లోధి రోడ్ 154, ముండ్కా 315, నరేలా 249, పూసా 170, వివేక్ విహార్ 230 వద్ద ఎక్యూఐలు నమోదయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

## అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ రెండో జాబితా.. సిసోడియా స్థానం మార్పు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు కొనసాగిస్తోంది. ఎన్నికల షెడ్యూల్, తేదీలు ప్రకటించకముందే.. ప్రజాక్షేత్ర సమరానికి సిద్ధమవుతోంది. ఈ మేరకు ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తోంది. ఇప్పటికే తొలి జాబితాను విడుదల చేసిన ఆప్.. తాజాగా సోమవారం 20 అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జంగ్‌పురా నుంచి పోటీ చేయనున్నారు. ప్రస్తుతం సిసోడియా తూర్పు ఢిల్లీలోని పట్పర్‌గంజ్ నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఆయన్ను జంగ్‌పురాకు మార్చారు. పట్పర్‌గంజ్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన సివిల్ సర్వీసెస్ ఉపాధ్యాయుడు అవధ్ ఓజాను ఆప్ బరిలోకి దించుతోంది. 2013లో ఢిల్లీ అసెంబ్లీ మాజీ స్పీకర్ మణీందర్ సింగ్ ధీర్ గెలిచినప్పటి నుంచి జంగ్‌పురా సీటు ఆప్‌లో ఉంది. అనంతరం మణీందర్? సింగ్ బీజేపీలోకి వెళ్లడంతో 2015, 2020 ఎన్నికలలో ఆప్ ప్రవీణ్ కుమార్‌ను పోటీకి నిలిపింది. ఆయనే రెండు ఎన్నికల్లోనూ విజయం సాధించారు. అయితే ఈసారి జంగ్‌పురా నుంచి ఆప్ సిసోడియాను ఎంపిక చేసింది. ప్రస్తుత జంగ్‌పురా ఎమ్మెల్యే ప్రవీణ్‌కుమార్‌కు జనక్‌పురి సీటు కల్పించింది. కాగా సిసోడియా 2013లో పట్పర్‌గంజ్ నుంచి తన ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి నకుల్ భరద్వాజ్‌పై విజయం సాధించి తొలిసారి ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 2015 ఎన్నికలలో బిజెపికి చెందిన వినోద్ కుమార్ బిన్నీపై, గత 2020 ఎన్నికలలో రవీందర్ సింగ్ నేగిపై విజయం సాధించారు. ఇదిలా ఉండగా గత నెలలో విడుదల చేసిన తొలి జాబితాలో 11 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా.. నేటిజాబితాలో 20 అభ్యర్థులను వెల్లడించింది. ఇక 39 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం.. ఉభయ సభలు వాయిదా



న్యూఢిల్లీ: గత వారం రాజ్య సభలో కరెన్సీ నోట్ల కలకలంతో వాయిదా పడ్డ ఉభయ సభలు తిరిగి సోమవారం ప్రారంభమయ్యాయి. ఉభయ సభల్లో పలు అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే, సభ ప్రారంభమైన కొద్ది సేపటికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష ఎంపీలు వేర్వేరు అంశాలను లేవనెత్తడంతో స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభను మధ్యాహ్నం 12గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు రాజ్య సభలో సైతం ప్రతిపక్ష నేతలు ఆందోళన కొనసాగుతుంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖడ్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ మధ్య వాగ్వాదం జరిగింది. సభాసంప్రదాయాలను పక్కన పెట్టి జగదీప్ ధనఖడ్ ఏకపక్షంగా వ్యహరిస్తున్నారని మండిపడ్డారు. జైరాం రమేష్ వ్యాఖ్యలపై జగదీప్ ధనఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను మధ్యాహ్నం 1 గంట వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఉభసభ సమావేశాల్లో ఇవాళ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వాటిల్లో 2024 రైల్వే బిల్లు (సవరణ) , 2024 విపత్తు నిర్వహణ బిల్లు (సవరణ), 2024 బ్యాంకింగ్ చట్టాల బిల్లు (సవరణ)లు ఉన్నాయి. సభ చివరి రోజు చర్చలో తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ కి కేటాయించిన సీటు వద్ద రూ.50వేల విలువైన రూ.500 కరెన్సీ నోట్లు లభ్యమవ్వడం కలకలం రేపింది. సభలో భద్రతా అధికారుల తనిఖీల్లో ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు వద్ద కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయి అంటూ భారత ఉపరాష్ట్ర పతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. విచారణకు ఆదేశించింది. ఈ ప్రకటనపై ఉభసభల్లో ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కరెన్సీ నోట్లు ఎవరివో తేల్చకుండా సింఘ్వీకి కేటాయించిన సీటు వద్ద కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయని ఎలా చెప్తారంటూ ప్రశ్నించాయి. దీనిపై ఉభయ సభల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి మొదలై డిసెంబరు 20 వరకూ కొనసాగనున్నాయి.

## సిరియా సంక్షోభం.. భారత విదేశాంగశాఖ కీలక ప్రకటన



న్యూఢిల్లీ:సిరియా సంక్షోభంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ మేరకు సోమవారం(డిసెంబర్ 9) ఒక ప్రకటన విడుదల చేసింది. శాంతియుత, అందరినీ కలుపుకుపోయే రాజకీయ ప్రక్రియ సిరియాలో స్థిరత్వం తీసుకువస్తుందని అభిప్రాయపడింది. సిరియాలో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని తెలిపింది.సిరియాలోని అన్ని పక్షాలు ఐక్యమత్యం,సార్వభౌమత్వం కోసం పనిచేయాలని సూచించింది. దేశంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోవాలని కోరింది.సిరియా రాజధాని డెమాస్కస్‌లోని భారత ఎంబసీ కొనసాగుతుందని, భారతీయులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎంబసీని సంప్రదించాలని కోరింది. కాగా, సిరియాలో నియంత పాలనను కూలదోసి రెబల్స్ అధికారాన్ని హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే.


### తెలంగాణ చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నం..

## మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, :** తెలంగాణ వాస్తవ చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నం చేశారని బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం పై చర్చ జరిగింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోయేదని.. డిసెంబర్ 09న తెలంగాణ ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చిహ్నం పై చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదని గుర్తించి తెలంగాణ సెంటిమెంట్ కి అనుగుణంగా మా ప్రభుత్వం రాగానే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారంలో లేదని.. ఇప్పటివరకు ఉన్నది ఒక పార్టీకి మాత్రమే సంబంధించినది తప్ప రాష్ట్ర అధికారిక విగ్రహం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఇవాళ ఆవిష్కరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణకు స్ఫూర్తి దాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నామని చెప్పారు. విగ్రహ నమూనా పై రాజకీయం చేసే బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు.

# మతతత్వ విభజన రాజకీయాలొద్దు



బంగ్లాదేశ్‌లో హిందువులపైనా, బౌద్ధులు తదితర ఇతర మైనారిటీలపైన నిరంతరాయంగా సాగుతున్న దాడులు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా వెల్లువ కారణంగా ఆగష్టు నెల మొదటి వారంలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆమె నిరంకుశ పాలన ముగిసింది గనక బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామిక వ్యవస్థ ఉదయిస్తుందని ఆశించారు. కాని మొదటి రోజులలో కల్లోలం హిందూ దేవాలయాలపై దాడులు దేశవ్యాపితంగా మైనారిటీలపై దాడుల వార్తలు వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడుగా వున్న మహ్మద్ యూనస్ ఆ సమయంలో మైనార్టీలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ అప్పటి నుంచి ఆ సంఘటనలు సాగుతూనే వున్నాయి. ఇప్పటికి చూస్తే మొత్తం 2000 హింసా ఘటనలు ఆధారాలతో సహా నమోదైనాయి. మైనార్టీ వర్గాలకు చెందిన తొమ్మిది మంది వరకూ చంపబడ్డారు చిన్మయ కృష్ణదాస్ అనే హిందూ సన్యాసి అరెస్టు దేశద్రోహ నేరం బనాయింపు జరిగాక ఈ దఫా పరిస్థితి మరింత క్లిష్టతరమైంది. ఇదివరలో హరేకృష్ణ ఉద్యమం ఇస్కాన్‌తో ముడిపడివున్న ఈయన దాని నుంచి తొలగించబడి సమ్మిళిత సనాతని జాగరణ్ జోతే అనే సంస్థతో పనిచేస్తున్నారు. ఆయన తీవ్రమైన భావాలు వెలిబుచ్చిన మాట నిజమే అయినా బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని కించపర్చిన కారణంగా అరెస్టు చేసి దేశ ద్రోహం ఆరోపణలు బనాయించడం అధికార దుర్వినియోగంతో చేసిన పని మాత్రమే. దాస్‌ను కోర్టులో హాజరుపర్చినప్పుడు బెయిలు లభించకపోవడంతో పోలీసులకు, ఆయన అనుయాయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఒక అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాడికి గురై మరణించారు. ప్రస్తుతం మత పరిస్థితి ఎంత ప్రమాదకరంగా వుందో దీన్ని బట్టే తెలుస్తుంది.

### బంగ్లాదేశ్ ప్రభుత్వ తప్పిదం

తాత్కాలిక ప్రభుత్వం దాని ప్రతినిధులు ఈ దాడుల ఘటనలను తేలిగ్గా తీసేయజూస్తున్నారు. ఇవన్నీ అతిశయోక్తిగా చెబుతున్నవని కొట్టి పారేస్తున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలపైన, వారి మద్దతుదారులపైన ప్రజాగ్రహం ఫలితమే ఇవన్నీ అన్నట్టు చిత్రిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచారం వెనక భారత ప్రభుత్వ హస్తం వుందన్నట్టు మాట్లాడుతున్నారు. మైనారిటీలపై ఇస్లామిక్ శక్తులు ఈ దాడులకు పాల్పడుతున్నాయనే వాస్తవాన్ని విస్మరించడం ద్వారా యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం తప్పు చేస్తున్నది. షేక్ హసీనా ప్రభుత్వానికి మోడీ సర్కారు మద్దతునివ్వడం వల్ల నెలకొన్న భారత వ్యతిరేక భావనను మైనార్టీలపై దాడికి ఒక కవచంగా ఇస్లామిక్ చాందస శక్తులు ఉపయోగించు కుంటున్నాయి. జమాతే ఇస్లామీపై నిషేధం తొలగించడం, దాని నాయకులు జైళ్ల నుంచి బయటికి రావడంతో హిఫాజాతె ఇస్లాం వంటి మత చాందస సంస్థలు హిందువులను లక్ష్యంగా దాడులు చేయడానికి మత విభజన తీసుకురావడానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. షేక్ హసీనా పాలన కాలంలో కూడా ఇలాంటి చాందస శక్తులు మైనార్టీలపై దాడులకు పాల్పడుతూనే వున్నారు. తమ ఒంటెత్తు విధానాలు రుద్దడానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్న ఇలాంటి శక్తులను కఠినంగా అణచి వేయడం అవసరం. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం, ప్రజాస్వామిక శక్తులు కూడా ఈ సమయంలో నిలదొక్కుకోవడం అవసరం.

### హిందూత్వ సంస్థల కవ్వింపు

ఈ పరిస్థితిలో భారత దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ఇంకా అనేక ఇతర హిందూత్వ సంస్థల ధోరణి ఈ సమస్య పరిష్కార కృషికి సహాయపడేదిగా లేదు. హిందువుల దుస్థితి అంటూ ఈ సంస్థలు సరిహద్దు పొడుగునా విశృంఖలంగా రెచ్చగొట్టే ప్రచారం సాగిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన తమ రాజకీయ వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నంగా అక్కడ బంగ్లాదేశ్‌లో అధికారులు, ప్రజాస్వామిక శక్తులు పరిగణిస్తున్నాయి. కోల్‌కతా, అగర్తలా, గౌహతిలలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల ముందు కవ్వింపు భాషతో హిందూ తీవ్రవాద బృందాలు ప్రదర్శనలు జరపడం పరిస్థితి మరింత దిగజారడానికి కారణమైంది. అగర్తలాలో బంగ్లాదేశ్ సహాయ హైకమిషనర్ కార్యాలయ ఆవరణలోకి చచ్చుకు వెళ్లి ఆస్తుల విధ్వంసానికి పాల్పడటం ఆ దేశంలో భారత వ్యతిరేకతను మరింత ముదిరిపోయేలా చేయడానికే కారణమవుతుంది. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో దండకం చదవడం అక్కడ మైనార్టీల భద్రతకు ముప్పుగా తయారవుతుంది.

### ద్వంద్వనీతి

భారత దేశంలో మైనారిటీలపై వేధింపులు, విద్వేష ప్రచారం సాగించే పాలకులు అదే మైనారిటీల రక్షణ గురించి నీతి బోధ చేస్తుంటే బంగ్లాదేశ్ ప్రజలు విస్తుపోతున్నారు. అగ్రశ్రేణి భారతీయ నేతలు, బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో పల్లవి ఆలపిస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జార?ండ్‌లో ఎన్నికల ప్రచారంలో బంగ్లాదేశీయుల భారీ చొరబాటును గురించి అసత్యపూరితంగా తీవ్ర హెచ్చరికలు చేశారు. గతంలో ఆ చొరబాటుదారులనే 'దేశ దిమ్మరులు' అని ఆయన మాట్లాడారు. మతతత్వ విభజన రాజకీయాలు ఇరు దేశాల ప్రయోజనాలకు నష్టదాయకంగా పరిణమిస్తాయని ఉభయ దేశాలలోని లౌకిక, ప్రజాస్వామిక శక్తులు నొక్కి చెప్పడం అవసరం. బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతను కాపాడటం కోసం, పౌరులుగా వారి హక్కులను పూర్తిగా రక్షించడం కోసం గట్టిగా నిలవాల్సిన బాధ్యత షేక్ హసీనా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన లౌకిక, ప్రజాస్వామిక శక్తులపై వుంది.

# మానవ మనుగడకు నేల జీవనాధారం



మానవుడు అభివృద్ధి పేరుతో చేపడుతున్న అనేక స్వార్ధపూరిత చర్యల వల్ల పర్యావరణం గతంలో ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. వాతావరణంలోకి నిత్యం పెద్దయెత్తున్న విడుదలవుతున్న కలుషితాల వల్ల రుతువులు గతి తప్పాయి. సహజ వనరులు తమ సహజత్వాన్ని కోల్పోతున్నాయి. కోట్లాది ఎకరాల సాగు భూములు తమ సారాన్ని కోల్పోయి బీడు భూములుగా మారిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పచ్చిక బయళ్లు ధ్వంసం కావటం వల్ల కూడా మేత లేక ఏటా లక్షలాది పశు వులు మృత్యువాతపడుతున్నాయని, వీటిని రక్షించుకోవాలంటే నేల క్షీణతను అరికట్టి, తిరిగి వాటిని పునరుద్ధరించటం ఒకటే మార్గమని పర్యావరణ వేత్తలు హితవు పలుకుతున్నారు. సృష్టిలోని సమస్త జీవరాశి మనుగడకు కావాల్సిన ఆహారాన్ని, ఆవాసాన్ని అందించేది నేల తల్లే. జీవన ధాతువుగా నిలవాల్సిన ఆ నేలతల్లే మానవుని స్వార్ధపూరిత చర్యల వల్ల వెదజల్లబడుతున్న కాలుష్యం వల్ల తల్లడిల్లుతున్నది. వాతావరణ మార్పులు, మానవ ప్రేరిత చర్యల వల్ల భారత దేశంలో 32% నేల క్షీణతకు గురవుతుండగా, 25% భూమి ఎడారిగా మారిపోతున్నదని భారత కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 2015 నుండి 2019 వరకూ అంటే నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 30.51 మిలియన్ హెక్టార్ల భూమి క్షీణతకు గురై బీడు బారిపోయిందని యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డిసర్టిఫికేషన్ (యుఎన్‌సిసిడి) అనే సంస్థ తన నివేదికలో అంచనా వేసింది. ఈ నివేదిక ప్రకారం 2019 నాటికే దేశ భూభాగంలో సుమారు 9.45 శాతం భూమి క్షీణతకు గురయ్యింది. 2023లో యుఎన్‌సిసిడి విడుదల చేసిన తాజా నివేదికలో భారతదేశ జనాభాలో దాదాపు 18.39 శాతం మంది ప్రజలు భూక్షీణత, ఎడారీకరణ వల్ల అనేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. జీవపరిణామ క్రమంలో అత్యంత విలువైన, సమర్ధవంతమైన, సజీవమైన పాత్రను పోషించిన భూమి నేడు అత్యంత వేగంగా క్షీణతకు గురికావటం ఒక విషాదం. పర్యావరణ వ్యవస్థలలో మార్పులు రావటం వల్ల సంభవిస్తున్న వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవనరులు తగ్గిపోగా, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా నేలలోని పోషకాలు నశించిపోవటం వల్ల పెద్దయెత్తున భూమి క్షీణతకు గురై ఎడారిగా మారిపోతుంది. గడిచిన 10 సంవత్సరాలలో సుమారు 15 లక్షల హెక్టార్ల సాగుభూమి ఎడారిగా మారిపోయింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న 10 సంత్సరాల కాలంలో 40 శాతానికి పైగా నేల తన జీవత్వాన్ని కోల్పోయి ఎడారిగా మారిపోతుందని ఒక అంచనా. నేల క్షీణత వల్ల 2050 నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతుల మంది తీవ్రమైన కరువును ఎదుర్కొంటారు. దీంతో కోట్లాది మంది ప్రజలు పర్యావరణ శరణార్ధులుగా మారి పొట్టచేత బట్టుకుని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు వలస పోవాల్సి వస్తుంది. వర్షాభావ పరిస్థితులు, జల వనరులు తగ్గిపోవటం, భూతాపం వల్ల నేలలోని మూలకాలు నశించిపోవటం వల్ల వేలాది ఎకరాల సాగు భూమి ఎడారిగా మారిపోతుంది. ఇది రానున్న రోజులలో ఆహార సంక్షోభానికి కారణమవ్వటంతో పాటు, వేలాది జీవుల మరణానికి కారణమవుతుంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాలలో నేల కలుషితమై తన సారాన్ని కోల్పోయి ఎడారులుగా మారిపోతుంది. సకల జీవరాశులకు జీవం పోసే నేల తన జీవాన్ని కోల్పోయి నిస్సారంగా మారితే సృష్టిలోని సకల జీవరాశుల మనుగడ ఒక పెను సంక్షోభంలో పడుతుంది. ఈ సంక్షోభాన్ని అరికడితేనే మానవ మనుగడ కూడా సాధ్యమవుతుంది, లేకుంటే వినాశనమే.

# సైనిక వ్యయంతో తగ్గుతున్న ఆర్థిక వృద్ధి



సైనిక వ్యయం పెరగడం వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. సైనిక వ్యయం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. 20 సంవత్సరాల కాలంలో సైనిక వ్యయంలో 1% పెరుగుదల దేశ ఆర్థిక వృద్ధిని 9% తగ్గిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను సైనిక వ్యయం ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై చర్చ జరుగుతోంది. భారత దేశం సైనిక వ్యయం 2023లో 83.6 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఇది నాల్గవ అతిపెద్ద గ్లోబల్ ఖర్చుదారుగా నిలిచింది. పెరుగుతున్న అస్థిర ప్రపంచంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ వేదికపై ప్రభావం చూపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ సైనిక సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. ఉక్రెయిన్ సుదీర్ఘ యుద్ధం, అలాగే మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ సైనిక వ్యయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దేశాలు తమ బడ్జెట్‌లను రక్షణ, భద్రతకు ఎక్కువగా కేటాయిస్తున్నాయి. సిప్రి లెక్కల ప్రకారం ప్రపంచ సైనిక వ్యయం వాస్తవపరంగా 6.8 శాతం పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 2,443 బిలియన్లకు చేరుకుంది. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మార్పులను కలిగిస్తుంది. ఆర్థిక దృక్కోణం నుండి, మిలిటరీపై ఖర్చు చేసే ప్రతి డాలర్ ఇతర ప్రజావనరులపై ఖర్చు చేయని డాలర్. కానీ సైనిక వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఎందుకంటే ఇది వస్తువులు, సేవల కోసం ప్రైవేట్ రంగంలోని వనరులను నిర్దేశిస్తుంది. సైనిక వ్యయం పౌర సాంకేతికత అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఇతర ప్రభుత్వ వ్యయం నుండి డ్రా చేయడం, జాతీయ రుణానికి దోహదం చేయడం వంటివి. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2023లో అత్యధికంగా ఖర్చు చేసిన ఐదు దేశాలు యునైటెడ్ స్టేట్స్, చైనా, రష్యా, ఇండియా, సౌదీ అరేబియా. మొత్తంగా ఈ దేశాలు ప్రపంచ సైనిక వ్యయంలో 60 శాతంగా ఉన్నాయి. 2023లో అమెరికా సైనిక వ్యయం 2.3 శాతం పెరిగి 916 బిలియన్లకు చేరుకుంది. చైనా తన సైనిక వ్యయాన్ని 6 శాతం పెంచగా, రష్యా తన సైనిక వ్యయాన్ని 24 శాతం, భారత్ 4.2 శాతం , సౌదీ అరేబియా తన 4.3 శాతం పెంచాయి. స్వేచ్ఛా- మార్కెట్ ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ సమాజాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రాథమిక విధుల్లో ఒకటిగా, సహేతుకమైన పన్నుల కోసం సమర్థనగా గుర్తించాడు. అన్నింటికంటే సైన్యం దేశాన్ని రక్షించగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా ప్రభుత్వం ప్రజల తరపున వ్యవహరిస్తోంది. సైనిక వ్యయం ప్రత్యేకమైనది. ఇది పబ్లిక్ ఫండింగ్‌కు ప్రైవేట్ ప్రత్యామ్నాయాన్ని కనుగొనడం సవాలుగా ఉన్న ప్రాంతం. దేశం మిలిటరీని నిర్వహించడానికి ఆర్థిక బాధ్యత వహించేంత విశ్వసనీయమైనది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. ఒక దేశం మిలిటరీపై అధికంగా ఖర్చు చేసినప్పుడు, అది దాని బ్యాలెన్స్ షీట్‌పై గణనీయమైన ప్రభావాలను చూపుతుంది. అప్పులు పెరిగే కొద్దీ, వడ్డీ, అప్పుల ఖర్చు తరచుగా పెరుగుతాయి. పెరిగిన రుణం చివరికి ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది. పన్నులను పెంచవచ్చు. అమెరికా చరిత్రాత్మకంగా దేశీయ, అంతర్జాతీయ రుణదాతల నుండి ఉదారంగా రుణ నిబంధనలను పొందింది. ఇది లోటును తగ్గించడానికి, సైనిక వ్యయాన్ని తగ్గించడానికి రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తుంది. తగ్గిన సైనిక వ్యయం, తగ్గిన జాతీయ రుణం కోసం కొంత మంది న్యాయవాదులు తరచుగా అధిక జాతీయ రుణం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలతో వాదనను ముడిపెడతారు. ఈ పరిణామాలలో ద్రవ్యోల్బణం, వృద్ధి మందగించడం, మౌలిక సదుపాయాల వంటి ముఖ్యమైన ఖర్చుల కోసం భవిష్యత్తులో నిధుల కొరత ఉన్నాయి. సైనిక వ్యయం విచక్షణతో కూడిన వ్యయంలో ఎక్కువ శాతం ఉంటుంది. మిలిటరీ వ్యయం కేవలం ఖర్చుతో మాత్రమే నిర్వచించబడదు. వాస్తవానికి, రక్షణ వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఉద్యోగాలను సృష్టించగలదు. పౌర వ్యాపార రంగాల అభివృద్ధికి దారి తీస్తుంది. దళాలకు మద్దతు ఇవ్వడంతో పాటు, సైనిక వ్యయం చురుకైన విధి సిబ్బందికి మద్దతుగా గణనీయమైన మొత్తంలో ఆర్థిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తుంది. సైనిక వ్యయం ఫలితంగా ప్రైవేట్ వ్యాపారాలు కూడా పుట్టుకొచ్చాయి. సైనిక వ్యయాన్ని విమర్శించే వారు ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను పౌర రంగాల నుండి సైనిక పరిశోధన అయినప్పటికీ, సైనిక, పౌరరంగాల మధ్య పరస్పర చర్య తక్కువ కట్ అండ్ డ్రైగా ఉంటుంది. వాస్తవానికి సాంకేతికత, ప్రతిభ తరచుగా సైనిక, పౌర పాత్రల మధ్య ముందుకు వెనుకకు ప్రవహిస్తుంది. ఇతర అనువర్తనాలతో పాటు మైక్రోవేవ్, ఇంటర్నెట్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ సృష్టికి సైనిక పరిశోధన చాలా ముఖ్యమైనది. ఆర్థిక వ్యవస్థలో పరిమిత వనరులు ఎలా కేటాయించబడతాయో మరొక వస్తువుకు బదులుగా ఒక వస్తువు లాభం లేదా నష్టాన్ని వివరించడానికి మోడల్ తరచుగా ఉపయోగించబడుతుంది. ఇది చాలా సరళంగా ఉన్నప్పటికీ మోడల్ నిజమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. సైనిక వ్యయం తగినంత మొత్తం ఏమిటి, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ ఖర్చు చేసిన ప్రతి అదనపు డాలర్ ఏదైనా ఇతర ప్రయోజనం కోసం ప్రజా వ్యయానికి నష్టం. ప్రజాస్వామ్యంలో ఆ సమస్య బహిరంగంగా ఎన్నుకోబడిన అధికారులచే చర్చించబడుతుంది. సంవత్సరానికి మారుతూ ఉంటుంది. సైన్యంపై ఎక్కువ ఖర్చు చేయడం అంటే మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ లేదా సామాజిక సేవలు వంటి రంగాలపై తక్కువ ఖర్చు చేయడం. ఇటీవలి సంవత్సరాల్లో విదేశాల్లో సైనిక ఒప్పందాలు నిలిపివేయడంతో మొత్తం బడ్జెట్‌లో అమెరికాలో సైనిక వ్యయం తగ్గుతోంది.



# స్పోర్ట్స్ న్యూస్

## పురుషులు.. మహిళలు.. కుర్రాళ్లు..

## టీమ్ ఇండియాకు బ్యాడ్ సండే..

సండే హాలీ డే.. అందుకే ఈ వారం ఎప్పుడొస్తుందా అని అందరూ ఎదురుచూస్తుంటారు.. వారం అంతా పనిచేసిన అలసిపోయిన కొందరైతే ఏ పనీ చేయకుండా ఖాళీగా కూర్చుంటారు. మరికొందరు జాలీ టూర్ లు వేస్తుంటారు. చాలామంది తమ ఫ్యామిలీలతో గడిపేస్తుంటారు. అందుకే సండే హాలీ డేనే కాదు.. జాలీ డే కూడా. అలాంటి సండే రోజు క్రికెట్ మ్యాచ్ ఉంటేనా పైగా పురుషులు, మహిళలు.. కుర్రాళ్ల మ్యాచ్ లు మూడూ ఉంటేనా.. ఇక పండుగే కదా కానీ, ఈ సండే అభిమానులకు బ్యాడ్ డే మిగిలిపోయింది.

కుర్రాళ్లు కుమ్మేస్తారనుకుంటే?

ఆసియా అండర్ 19 కప్ లో టీమ్ ఇండియా ఫైనల్లో ఓటమిపాలైంది. అయితే, ప్రత్యర్థి పాకిస్థాన్ అయితే పోనీలే అనుకోవచ్చు. కానీ, బంగ్లాదేశ్. లీగ్ దశలో పాకిస్థాన్ చేతిలో మన జట్టు ఓడిపోయినా, కానీ, తర్వాత దంచికొట్టి ఫైనల్ కు చేరింది. అయితే, బంగ్లా విసిరిన 199 పరుగుల లక్ష్యాన్ని చేరుకోలేక చతికిల పడింది. 13 ఏళ్లకే ఐపీఎల్ లోకి ఎంపికై సంచలనం రేపిన వైభవ్ సూర్యవంశీ (9) విఫలం కావడంతో ఆసియా కప్ ను యువ భారత్ జట్టు అందుకోలేకపోయింది.

అమ్మాయిలు చేతులెత్తేశారు..

పురుషుల జట్టుతో పాటు భారత మహిళలూ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ జట్టుతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. తొలి వన్డేలో పరాజయం పాలైనప్పటికీ.. రెండో వన్డేలో గెలుస్తారని భావించారు. కానీ, ఈసారి మరింత ఘోరంగా ఓడారు. ఆసీస్ అమ్మాయిలు ఏకంగా 371 పరుగుల భారీ స్కోరు సాధించారు. భారత జట్టు 249 పరుగులకే ఆలౌటైంది. 122 పరుగుల తేడాతో ఓడింది.

పురుషులు ప్చ్..

ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో టీమ్ ఇండియా పురుషుల జట్టు ప్రదర్శన మరీ నాసిరకం. తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకే ఆలౌటైన టీమ్ ఇండియా, రెండో ఇన్నింగ్స్ లో 175 పరుగులే చేయగలిగింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (42, 42) మినహా మరే బ్యాట్స్ మన్ క్రీజులో నిలవలేకపోయారు. తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులు చేసిన ఆసీస్ కు 19 పరుగుల స్వల్ప లక్ష్యం ఎదురైంది. వికెట్ కోల్పోకుండా దీనిని ఛేదించింది.

## రోహిత్, కోహ్లి కంటే..

## తెలుగోడే మొనగాడు..

పేరు మోసిన సీనియర్లు పనికిరాని చోట తెలుగు కుర్రాడు తన సత్తా చాటుతున్నాడు. వేల పరుగులు చేసిన ఆటగాళ్లు తేలిపోతున్న వేళ 22 ఏళ్ల యువ ఆల్ రౌండర్ పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు ఇన్నింగ్స్ లు ఆడితే.. మూడు ఇన్నింగ్స్ లో అతడే టాప్ స్కోరర్. / ప్రత్యర్థి జట్టులో కాకలు తీరిన పేస్ బౌలర్లు ఉన్నారన్న భయం లేదు.. సర్రున దూసుకొచ్చే గులాబీ బంతితో ఆడుతున్నానన్న బెరుకు లేదు. తనలో కనిపించేది ఆత్మవిశ్వాసం.. తనకు కనిపించేది జట్టును నిలబెట్టడం.. గులాబీ బంతితో టెస్టులో టీమ్ ఇండియా గూబ గుయ్ మంది.. తొలి ఇన్నింగ్స్ లో బ్యాట్లెత్తేసిన భారత సీనియర్లు రెండో ఇన్నింగ్స్ లోనూ కాడి జారవిడిచారు. వాస్తవానికి తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ తీరుతోనే ఈ మ్యాచ్ చేజారుతుందని తెలిసిపోయింది. అయితే, 22 ఏళ్ల తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మాత్రం పట్టు విడవలేదు. బ్యాట్ తో బాదుతూ.. బంతితోనూ రాణిస్తూ వాస్తవానికి ఆస్ట్రేలియా టూర్ కు నితీశ్ కుమార్ రెడ్డిని ఎంపిక చేయడంపై చాలామందికి సందేహాలు వచ్చాయి. అప్పుడే ఏం చూసి తీసుకెళ్లారని విమర్శించినవారూ ఉన్నారు. కానీ, ఇప్పుడు అతడే లేకుంటే టీమ్ ఇండియా దారుణ పరిస్థితుల్లో ఓడేది అని స్పష్టం అవుతోంది. 41, 38, 42, 42.. మూడుసార్లు టాప్ ఒకటీ రెండుసార్లు ఆస్ట్రేలియా టూర్ చేసినవారికే మరోసారి టూర్ చేసేటప్పుడు పరుగులు సాధించడం కష్టం. కానీ, నితీశ్ కుమార్ కు మాత్రం అదేమీ అడ్డంకి కాలేదు. గత నెలలో జరిగిన తొలి టెస్టులో అతడు తొలిసారిగా బ్యాటింగ్ కు దిగి 41 పరుగులు చేశాడు. 150 పరుగులకు ఆలౌటైన టీమ్ ఇండియాలో ఇతడే టాప్ స్కోరర్. ఇక రెండో ఇన్నింగ్స్ లో 38 పరుగులతో నితీశ్ నాటౌట్ గా నిలిచాడు. ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేయడంతో మరిన్ని పరుగులు చేసే అవకాశం లేకపోయింది. %ూశ్రీంశీ =ఘు౦% - అమ్మో అంత వేగమా..? సిరాజ్.. గులాబీ బంతి.. 181 కిలోమీటర్లు గులాబీ బంతితోనూ అదరగొట్టి.. పింక్ బాల్ తో ఆస్ట్రేలియాతో శుక్రవారం మొదలైన రెండో టెస్టు మూడో రోజు ఆదివారం నాటికే పూర్తయింది. కనీసం రెండున్నర రోజులు కూడా జరగలేదు. అయితే, ఈ టెస్టు రెండు ఇన్నింగ్స్ లోనూ నితీశ్ కుమార్ రెడ్డే (42) టాప్ స్కోరర్. కోహ్లి, రోహిత్ వంటి వారు కనీసం నిలదొక్కుకునేందుకు తిప్పలు పడుతుండగా.. నితీశ్ మాత్రం అలవోకగా పరుగులు సాధించాడు. తొలి ఇన్నింగ్స్ లో స్టార్క్ బౌలింగ్ లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన సిక్స్, బోలాండ్ బంతిని రివర్స్ స్వీప్ తో కొట్టిన సిక్స్ ను మరువలేం. అసలు తొలి ఇన్నింగ్స్ లో టీమ్ ఇండియా మూడు సిక్సులూ నితీశ్ వే. ఫాలోఆన్ తప్పించి.. రెండో టెస్టులో టీమ్ ఇండియాకు ఇన్నింగ్స్ ఓటమి తప్పిందంటే దానికి కారణం నితీశ్. అతడు 42 పరుగులు చేయకుంటే ఇన్నింగ్స్ తేడాతో ఇండియా ఓడిపోయేది. ఇక ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో కీలకమైన లబుషేన్ వికెట్ ను కూడా నితీశే పడగొట్టాడు. ఇప్పటికైతే ఓకే.. నితీశ్ ఇప్పటివరకు మంచి టచ్ లో కనిపిస్తున్నాడు. బౌలింగ్ లోనూ ఫర్వాలేదనిపిస్తున్నాడు. కానీ, ఇక్కడితో అయిపోలేదు. అతడు మరింత నిలకడగా రాణిస్తేనే ప్రతిభకు న్యాయం చేసినవాడు అవుతాడు.



## సోషల్ మీడియా.. ఓ విద్వేష ప్రదేశం..

## రోహిత్, కోహ్లీని వదలదు



"అబ్బా.. రోహిత్ శర్మ మళ్లీ ఎందుకొస్తున్నాడు..? అతడు లేకుండానే ఆస్ట్రేలియాలో తొలి టెస్టు గెలిచాం కదా..? యువకులు, కొత్త టాలెంటెడ్ కుర్రాళ్లు బాగా ఆడుతున్నారు కదా..? వారికి అవకాశం ఇచ్చేందుకు రోహిత్ తప్పుకొంటే బెటర్" "కోహ్లి ఇంకా ఆడడం ఎందుకు? తొలి టెస్టులో సెంచరీ కొట్టినా తొలి ఇన్నింగ్స్ లో విఫలమైన సంగతి మరువొద్దు. అతడి సెంచీ బాగా ఆలస్యమైంది. పెద్ద మ్యాచ్ లలో అతడి ఆట ఏమీ బాగోలేదు". ..ఇదీ టీమ్ ఇండియా స్టార్లు, 15 ఏళ్లుగా బ్యాటింగ్ మూల స్తంభాలుగా నిలిచిన రోహిత్, కోహ్లిలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టుల తీరు. అన్నీ విద్వేషంతో కూడినవే. టీమ్ ఇండియాకు వారు చేసిన సేవలను, ఒంటిచేత్తో మ్యాచ్ లను గెలిపించిన రోజులను మర్చిపోయి చేస్తున్న విమర్శలే.

ఔను వయసైంది..

వాస్తవంగా చెప్పాలంటే కోహ్లి 36, రోహిత్ 37 ఏళ్ల వయసులోనూ ఫర్వాలేదనే స్థాయిలో ఆడుతున్నారు. ఇటీవలి న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ లోనే వీరు విఫలమయ్యారు. ఆ సిరీస్ ఒక బ్యాడ్ మూమెంట్. దానినే పట్టుకుని రోహిత్, కోహ్లిలపై ద్వేషం పెంచుకున్నారు కొందరు.

రిటైర్మెంట్ వారికి తెలియదా?

దాదాపు 17 ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్ లో కొనసాగుతున్న రోహిత్, కోహ్లిలను మరీ ఇంతగా హేళన చేయడం సోషల్ మీడియా యాక్టివిస్టులకు తగదు. వారి ఆటతీరు పై విమర్శలు చేయొచ్చు కానీ.. ఎప్పుడు రిటైర్ అవుతారు? అంటూ హేళనగా మాట్లాడడం వారి సేవలను తక్కువ చేయడమే అవుతుంది. వారి అద్భుత కెరీర్ ను అవమానించడమే. కానీ, ద్వేషం తప్ప ఇదేమీ తలకెక్కని కొందరు అభిమానులు సోషల్ మీడియాలో రోహిత్, కోహ్లిలను విమర్శిస్తూ పోస్టు పెడుతున్నారు.

మరి రాణిస్తే..

పెర్త్ లో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో ఆసీస్ పై కోహ్లి సెంచరీ కొట్టాడు. వాస్తవానికి రెండో ఇన్నింగ్స్ లో రెండో రోజు బ్యాటింగ్ కోసం అతడు సుదీర్ఘంగా నిరీక్షించాడు. రాహుల్, యశస్వి ఎంతకూ ఔట్ కాకపోవడంతో ప్యాడ్ లతో మైదానంలోకి వచ్చి వారిని అభినందించి, ప్రాక్టీస్ చేసుకున్నాడు. ఇక రోహిత్ తనకు కుమారుడు పుట్టిన ఆనందాన్ని మధ్యలోనే వదిలేసి మరీ జట్టుతో కలుస్తున్నాడు. ఇలా చేయకున్నా వీరిద్దరి స్థానాలకు వచ్చిన ముప్పేమీ లేదు. కానీ, వారి అంకితభావం మాత్రం వారిని ఊరికే ఉండనివ్వదు కదా..? సోషల్ మీడియా విద్వేషకారులకు మాత్రం ఇవేమీ గుర్తుండవు.

గౌరవంగా సాగనంపాలి..

ఎవరు ఔనన్నా, కాదన్నా.. రోహిత్, కోహ్లి కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఇప్పటికే టి20లకు వీడ్కోలు పలికారు. రెండేళ్లలో వారు అన్ని ఫార్మాట్లకూ బైబై చెబుతారు. అలాంటి దిగ్గజాలను గౌరవంగా సాగనంపాలి. ఒకవేళ ఇప్పటికిప్పుడు పంపించేసినా ఆ ఇద్దరి స్థానాలను పూర్తిగా భర్తీచేయగలగడం కుర్రాళ్లకు కష్టమే. ఈ రెండేళ్లలో వారి మార్గదర్శకత్వంలో తర్వాతి తరాన్ని తయారు చేసుకోవాలి. ఎంతైనా అనుభవం అనుభవమే. అందుకనే.. రోహిత్, కోహ్లిలకు గౌరవప్రద వీడ్కోలు పలకడం అభిమానుల బాధ్యత. ..అది సోషల్ మీడియాలో కూడా.

## క్రికెట్ వదులుకోమన్నారు..

## సంబంధాలే వదిలేసుకున్నా.. మిథాలీ



భారత్ లో మహిళల క్రికెట్ కు బ్రాండ్ అంబాసిడర్ ఆమె. ఇప్పుడు అమ్మాయిలంతా బ్యాట్ బాల్ పడుతున్నారంటే.. ఆమెనే స్ఫూర్తి.. పైగా తెలుగు నేల నుంచి అలాంటి క్రికెటర్ వస్తుందని ఎవరూ ఊహించరు. అలాంటిది ఏకంగా రెండు దశాబ్దాలు దేశానికి ఆడింది. లేడీ సచిన్ గా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. ఆమెనే మిథాలీ రాజ్. ఈమె ఫ్యామిలీకి నార్త్ ఇండియా బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ.. మిథాలీ మాత్రం పక్కా హైదరాబాదీ. / 2 దశాబ్దాల ప్రయాణంలో.. భారత మహిళల క్రికెట్ ను మిథాలీని వేరు చేసి చూడలేం. ఎందుకంటే.. అసలు ఆమెతోనే భారత క్రికెట్ కు పేరొచ్చింది. టి20లు, వన్డేలు, టెస్టులు మూడు ఫార్మాట్లలోనూ టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ అంటే ఓ దశలో మిథాలీనే. రెండు దశాబ్దాల పాటు బ్రాండ్ అంబాసిడర్ ఆఫ్ ఇండియన్ లేడీస్ క్రికెట్ గా నిలిచిన మిథాలీ.. దాదాపు రెండేళ్ల కిందట అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించింది. వివాహ బంధం ఎప్పుడు? మిథాలీకి ప్రొఫెషనల్ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన వెంటనే అందరూ భావించింది ఆమె వివాహం చేసుకుంటారని.. కానీ, రెండేళ్లయినా ఆ కబురు రాలేదు. దీనిపై తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో మిథాలీ మాట్లాడింది. ప్రొఫెషనల్ క్రికెట్ లో ఉన్నప్పుడే తనకు ఎన్నో పెళ్లి సంబంధాలు వచ్చాయని, అమ్మ తరఫు బంధువుల ఒత్తిడితో కొన్నిపెళ్లిచూపులకు వెళ్లినట్లు చెప్పింది. అయితే, అబ్బాయిలు.. పరిచయం పూర్తయిన వెంటనే.. ఎంతమంది పిల్లలు కావాలి? అని అడిగేవారని మిథాలీ చెప్పుకొచ్చింది. నా ఆలోచనలన్నీ క్రికెట్ గురించే పెళ్లి చూపుల్లో అబ్బాయిలు పిల్లల గురించి అడిగితే.. తన ఆలోచనలు మాత్రం పూర్తిగా క్రికెట్ చుట్టూనే తిరిగేవని మిథాలీ చెప్పింది. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ గా ఉన్న తాను ఇలాంటి ప్రశ్నలు ఊహించలేదని.. ఎవరితోనూ దీని గురించి చర్చించకపోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించింది. ఓ సారి పెళ్లిచూపులకు వచ్చిన యువకడు వివాహం తర్వాత పిల్లలను చూసుకోవడానికి పరిమితం కావాలని కోరాడని.. మరికొన్నిసార్లు అత్తగారికి సేవలు చేస్తావా? ఇంకా క్రికెట్ ఆడతావా? ఏది కావాలో తేల్చుకో? అని ఇంకొందరు అడిగారని మిథాలీ తెలిపింది.దీంతో క్రికెట్ కే ప్రాధాన్యం ఇస్తూ అలాంటి సంబంధాలకు తాను నో చెప్పానని మిథాలీ పేర్కొంది. ఓ అమ్మాయిగా ఇలా వ్యవహరించడం సరికాదని స్నేహితులు సూచించినా, తాను వెనక్కు తగ్గలేదని స్పష్టం చేసింది. 'కొంత సర్దుకుపో. వ్యవహరించడం సరికాదని స్నేహితులు సూచించినా, తాను వెలేదంటే నీకు పెళ్లికాదు' అని క్రికెట్ స్నేహితులు చెప్పి చూశారని..తన కెరీర్ కోసం అమ్మానాన్న ఎంతో త్యాగం చేశారని, తానూ ఎన్నో వదులుకున్నాని.. వచ్చే ఎవరో ఒక వ్యక్తి కోసం ఇదంతా పక్కనబెట్టాలా? అనిపించి తన ధోరణి మార్చుకోనని చెప్పేసినట్లు మిథాలీ తెలిపింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com